


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్**
- వాయుగుండంగా మారనున్న అల్పపీడనం


4

**వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం**
- కలెక్టర్లతో హోంమంత్రి సమీక్ష

3

# వివాద వైఖరి ఉపేక్షించను!

- ఆ ఎమ్మెల్యేలపై సీఎం చంద్రబాబు అసంతృప్తి
- అంతర్గత విభేదాలతో పార్టీకి చెడ్డపేరు తెస్తున్నారు..
- పార్టీకి నష్టం వాటిల్లితే సహించేది లేదు..
- నివేదిక కోరుతూ రాష్ట్ర నాయకత్వానికి ఆదేశం
- సూపర్ సిక్స్ అమలు తీరుపై పార్టీ వర్గాలతో సమీక్ష



అమరావతి (చైతన్య రథం): అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూపు తగాదాలు, అంతర్గత విభేదాలను సహించబోనని హెచ్చరించారు. పార్టీకి నష్టం చేసే చర్యలను ఉపేక్షించేది లేదని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేలు కేంద్రంగా వచ్చిన వివాదాలు, ఘటనలపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆముదాలవలస,గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యేల తీరుపైనా చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. చిన్న విమర్శలకు కూడా అవకాశం ఇచ్చేలా ఎమ్మెల్యేల వైఖరి ఉండకూడదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలపై వివాదాలు, తప్పుడు ప్రచారాలు తలెత్తినపుడు.. వెంటనే ప్రజలకు వాస్తవాలు చెప్పాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు, నేతలు చేసే పనులు పార్టీకి చెడ్డపేరు తెస్తాయని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేల తప్పులతో జరిగే నష్టాన్ని పార్టీ ఎందుకు ఎదుర్కోవా లని నిలదీశారు. మూడు విషయాలపై పార్టీ నాయకత్వం నుంచి చంద్రబాబు నివేదిక కోరినట్టు సమాచారం. ఉచిత బస్సుపై వైకాపా చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచించారు. ప్రజలతో మమేకం కావడం వల్లే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ముఖ్యమంత్రి, పార్టీ జాతీయాధ్యక్షుడు చంద్రబాబు ఉద్ఘాటించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సూపర్ సిక్స్ పథకాలు, ప్రజా స్పందనపై పార్టీ వర్గాలతో సీఎం చంద్రబాబు లోతుగా సమీక్షించారు. అన్నదాత సుఖీభవ పథకంపై పార్టీ పిలుపు మేరకు చేపట్టిన ర్యాలీలు, కార్యక్రమాలపై సమీక్షిస్తూ.. ఏమేరకు ఫలితాలు రాబట్టామన్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రారంభించిన 'స్త్రీశక్తి' పథకం పట్ల అన్ని ప్రాంతాల్లో అద్భుతమైన స్పందన వస్తోందని చంద్రబాబుకు పార్టీ విభాగాలు వివరించాయి. సూపర్ సిక్స్ సూపర్ హిట్‌తో వైసీపీ అంతర్మథనంలో పడిందని... దీంతో తప్పుడు ప్రచారాలకు తెరలేపుతోందని ముఖ్యమంత్రికి పార్టీ వర్గాలు వివరించినట్టు తెలుస్తోంది. ఉచిత బస్సుపై గందరగోళం సృష్టించేందుకు వైసీపీ, అనుబంధ మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పి కొట్టాలని పార్టీ నేతలకు ఈ సందర్భంగా సీఎం సూచించారు. పథకాల అమల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు విధిగా భాగస్వాములయ్యేలా చూడాలని పార్టీ యంత్రంగానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో మమేకమవ్వడం ద్వారానే ప్రభుత్వ పథకాలకు సార్థకత చేకూరుతుందని, తద్వారా ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.



### ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి
## సీపీ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ: ఎన్డీఏ తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం సమావేశమైన బీజేపీ పార్లమెంటరీ పార్టీ బోర్డు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరును ఖరారు చేసినట్టు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు బీజేపీ తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ చైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు బీజేపీ సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. గతంలో ఝూర్ఖండ్, తెలంగాణ గవర్నర్‌గా పనిచేశారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే అధికారాన్ని ఎన్డీఏ పక్షాలు ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగించిన సంగతి తెలిసిందే. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 చివరి తేదీ.

## స్వాగతించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన సిపి రాధాకృష్ణన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. ఈమేరకు రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. 'అనుభవ రాజనీతిజ్ఞుడు, గౌరవనీయ నాయకుడు, చాలాకాలంగా దేశానికి విశిష్ట సేవలందించిన రాధాకృష్ణన్ ఎంపిక గొప్ప విషయం. తెలుగుదేశం పార్టీ ఆయన నామినేషన్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తోంది, పూర్తి మద్దతు అందిస్తోంది' అని పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి (చైతన్యరథం): ఎన్డీఏ పక్షాల తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సీపీ రాధాకృష్ణన్‌కు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తన అపార అనుభవం, దేశానికి అంకితభావంతో చేసిన సేవ ఆయన నాయకత్వ స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆయన అభ్యర్థిత్వానికి సగర్వంగా మద్దతు పలుకుతోందని ప్రకటించారు. ఆయన ఘన విజయం సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

### మహిళల పట్ల గౌరవమే
## నాగరిక సమాజానికి పునాది

- ఇంట్లో, తెరపై చూసేదే పిల్లలు నేర్చుకుంటారు
- సినిమాలు, సీరియళ్లలో స్త్రీల పట్ల వివక్షను కట్టడి చేయాలి
- మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): స్త్రీల పట్ల గౌరవం అనేది నిజమైన నాగరిక సమాజానికి పునాదిగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. మన పిల్లలు ఇంట్లోనూ, తెరపై చూసే అంశాలే వారిలో పాతుకుపోతాయన్నారు. విలువలకు బీజం పడేచోటనే మార్పు రావాలన్నారు. సినిమాలు, సీరియళ్లలో మహిళల పట్ల వివక్షను కట్టడి చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లింగ వివక్ష, అవమానకరమైన సంభాషణలను నియంత్రించాలన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. పిల్లలు చూసే విధంగా సినిమాలు, సీరియళ్లు రూపొందాలన్నారు.

## జగన్‌ది అహంకారం

- స్వాతంత్ర పోరాటాన్ని అవమానించడమే
- దేశానికి క్షమాపణ చెప్పాలి
- మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై ఐటీ మంత్రి నారా లోకేష్ మరోసారి విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు జెండా ఎగరవేయకపోవడం జగన్ అహంకారానికి నిదర్శనం అని ఆయన ఆరోపించారు. అంతే కాకుండా ఇది మన స్వాతంత్ర పోరాటాన్ని అవమానించడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకుగాను.. జగన్ భారతీయులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ఇన్సెల్ట్ నేషన్ అనే ట్యాగ్ లైన్‌లతో మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు.

# పెండింగ్ ప్రాజెక్ట్‌లపై ప్రత్యేక దృష్టి

- నేడు ఢిల్లీలో మంత్రి లోకేష్ పర్యటన
- పలువురు కేంద్ర మంత్రులతో భేటీ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. దేశ రాజధానిలో సోమవారం పలువురు కేంద్రమంత్రులతో మంత్రి లోకేష్ భేటీ కానున్నారు. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పలుమార్లు కేంద్రమంత్రులతో భేటీ అయిన లోకేష్ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టుల రాకతోపాటు వేగవంతంగా అనుమతులు మంజూరవుతున్నాయి. దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు దీటుగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు లోకేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు తాజా పర్యటనలో మంత్రి లోకేష్ కృతజ్ఞతలు చెబుతారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర రోడ్డురవాణా, రహదార్ల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణాశాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి లోకేష్ సమావేశమవుతారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం తరపున వివిధ ప్రతిపాదనలను కేంద్రమంత్రులకు అందజేస్తారు.

**ఆ ఆడియోలు బోగస్**
**ఎస్పీకి ఫిర్యాదు చేశా**
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

4

**అవినీతి, అక్రమాలపై**
**ప్రశ్నించినందుకే..!**
- కేజీవీబీ ప్రిన్సిపాల్ తప్పుడు ఆరోపణలు
- ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పష్టీకరణ


4

# మంత్రి నిమ్మల కుమార్తె నిశ్చితార్థ వేడుక

## హాజరైన మంత్రి లోకేష్

**అడుగడుగునా శ్రేణులు, నేతల ఘన స్వాగతం - పాలకొల్లులో గజమాల, శాలువాతో సత్కరించిన మంత్రి నిమ్మల**







పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని ఎస్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన ఈ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులు శ్రీజ, పవన్ లను మంత్రి లోకేష్ ఆశీర్వదించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొనేందుకు పాలకొల్లు చేరుకున్న మంత్రి నారా లోకేష్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు గజమాలతో ఘనస్వాగతం పలికారు. మంత్రి లోకేష్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయ రాజు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పశ్చిమగోదావరి జిల్లా లోసరి గ్రామం వద్ద తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్‌కు పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజానీకం స్వాగతం పలికారు.

నర్సాపురంలో జనసేన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయ రాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు స్వాగతం పలికారు.













# గిరిజనులకు పథకాలపై నివేదిక ఇవ్వాలి

## బాలబాలికలకు పౌష్టికాహారం అందించాలి - గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సంధ్యారాణి

పాలకొల్లు(చైతన్యరథం): ప్రతి గిరిజన కుటుంబానికి పథకాలు సమర్థవంతంగా చేరుతు న్నాయా లేదో నివేదిక ఇవ్వాలని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశించారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లాలో గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా 1626 అంగ న్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లలకు అందుతున్న పోషకాహా రం, విద్య, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలబాలికల కు అందాల్సిన సౌకర్యాలు తప్పనిసరిగా అందించాలనే దానిపై ప్రత్యే క దృష్టి సారించాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా గిరిజ న కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందు తున్నారా లేదా అన్న అంశంపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ప్రతి గిరిజన కుటుంబానికి ఆధార్ నమోదు పూర్తిగా జరిగిందా? పెన్షన్, విద్యా వేత నాలు, గృహ నిర్మాణ పథకాలు, ఆరోగ్య బీమా, ఆర్థిక సహాయ పథకాలు వంటి అన్ని ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరుతున్నాయా అనే విషయాలను అధికారులు పరిశీలించి వెంటనే నివేదిక అందించా లని ఆదేశించా రు. గ్రామస్థాయి వరకు పథకాల అమలులో పారదర్శకత, వేగ వంతం అవసరమని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా, అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు చేరేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గిరిజనుల సంక్షేమం, స్త్రీలు, పిల్లల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టు బడి ఉంది. ఈ వర్గాల అభివృద్ధి కోసం ఏ సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పశ్చి మగోదావరి జిల్లాలో గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమానికి సంబంధించి తీసుకుంటున్న కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా అమలు చేయాలని సూచించారు.



## వృత్తి నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

- మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం
- సీఎం అడుగుజాడల్లోనే సేవా కార్యక్రమాలు
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్



రామచంద్రపురం(చైతన్యరథం): మహిళలు వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకోవడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది తమ కాళ్లపై తాము నిలబడ్డామనే ఆత్మవిశ్వాసం కలుగుతుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు గృహ సంబంధ ఉత్పత్తుల తయారీపై నాలుగురోజుల పాటు ఇచ్చే ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం రామచంద్రపురం వీవీఎం కళాశాలలో మంత్రి ప్రారంభించారు. అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆశయం మేరకు ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంగా ఏటా లక్ష 75వేల మంది మహిళ పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దీపం పథకం, తల్లికి వందనం, స్త్రీ శక్తి - ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలు చేశామన్నారు. వృత్తి విద్య కోర్సులు నేర్చుకుని స్వయం ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని సూచించారు. మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కూడా కలగజేస్తామన్నారు. రామచంద్రపు రం నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేసేందుకు పలు జాబ్ మేళాల నిర్వహణతో పాటు, మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ, జ్యూట్ బ్యాగ్ తయారు తదితర శిక్షణలు ఇచ్చి వారి స్వయం ఉపాధికి ఊతమిస్తున్నామన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎం ఈ) స్థాపనలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి బతుకు భారంతో ఉన్న వితంతువులకు చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఎంఎస్ఎంఈ ద్వారా, ముద్ర రుణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి కోసం వివిధ రకాల సబ్బులు, షాంపూలు, లోషన్లు, టూత్ పేస్టులు, లిప్ బామ్‌లు తదితర వాటిపై శిక్షణ ఇచ్చేందుకు బెంగళూరు నుంచి నిపుణులను తీసుకొచ్చామన్నారు. ఈ నెల 20వరకు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. త్వరలోనే సెల్‌ఫోన్ రిపేర్, అగరబత్తీల తయారీ శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ సహకారంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా భవి ష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. మహిళల పట్ల సామాజిక బాధ్యతగా పలు శిక్షణ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మంత్రి సుభాష్‌కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళలకు శిక్షణ ఇచ్చే నిపుణురా లు ప్రియా జైన్ (బెంగళూరు) ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉండవిల్లి శివ, కంచు మర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

### - కలెక్టర్లతో హోంమంత్రి అనిత సమీక్ష



విశాఖపట్నం (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. వర్షాల పరిస్థితిపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర హోమ్,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదివారం విశాఖపట్నంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించాలని సూచిం చారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాల న్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే లోతట్టు ప్రాంతప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు. రహదారులపై చెట్లు పడితే.. వెంటనే వాటిని తొలగించాలన్నారు. అత్యవసర మైతే విపత్తుల నిర్వహణ సంస్థ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101లను సంప్రదించా లని ప్రజలకు సూచించారు.

ఇక కృష్ణానదికి వరద పోటెత్తిందన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్, ఔట్ ఫ్లో 2. 85 లక్షల క్యూసెక్కులు ఉందని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నదిలో ప్రయాణించడం, చేపలు పట్టడం, ఈతకు వెళ్లడం లాంటివి చేయవద్దని ప్రజలకు హోం మంత్రి సూచించారు. మరో వైపు గోదావరి నదికి సైతం వరద నీరు భారీగా చేరిందని చెప్పారు. ధవళేశ్వరం వద్ద 4.07 లక్షల క్యూసెక్కుల నీరు చేరిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నదులు, పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దంటూ ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హోమ్ మంత్రి మంత్రి అనిత సూచించారు.

## వరదలపై తప్పుడు ప్రచారం

### - సాక్షి, సుమన్ టీవీలపై కేసులు

అమరావతి (చైతన్యరథం): వరదలపై వైసీపీ అనుకూల మీడియా దుష్ప్రచారానికి దిగింది. గుంటూరు జిల్లాలోని పొన్నూరు పట్టణం, విజయవాడ నగరానికి ముంపు ప్రమాదం ముంచుకొస్తోందంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడంపై అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. కొండవీటి వాగు, ప్రకాశం బ్యారేజీల గేట్లు పనిచేయటం లేదంటూ వైసీపీ తప్పుడు ప్రచారానికి దిగింది. కొండవీటి వాగు ద్వారా వచ్చే వరద నీరు గుంటూరు ఛానల్‌లోకి వదలడంతో పొన్నూరును ముంచెత్తుతోందంటూ సాక్షి మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారం చేశారు.

అసలు గుంటూరు ఛానల్‌కు అధికారులు నీరే వదలకపోవటం గమనార్హం. స్థానిక డ్రైన్లు, కాలువల ద్వారా ప్రవాహాలు వచ్చి చేరినట్టు స్పష్టంగా తెలుస్తోంది. వాస్తవాలు ఈ విధంగా ఉంటే పొన్నూరు మునుగుతోందంటూ ప్రజలను భయాందోళనలకు గురిచేయటంపై పోలీసులకు జలవనరుల శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదు మేరకు సాక్షి మీడియాపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రకాశం బ్యారేజీ గేటు పనిచేయటం లేదంటూ సుమన్ టీవీలో మరో అసత్య కథనం ప్రసారం చేసి, విజయవాడ నగరం మునిగిపోతుందని ప్రజలను భయాందోళనలకు గురి చేసింది. అధికారుల ఫిర్యాదుతో ఆ సంస్థ పైనా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు.

పోలవరం ప్రాజెక్టుపైనా వైసీపీ అనుకూల మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారం చేశారు. వాస్తవానికి పోలవరం ప్రాజెక్టులోని ఎగువ కాఫర్ డ్యామ్‌లో స్వల్పంగా కుంగిన ప్రాంతాన్ని జలవనరుల శాఖ అధికారులు ఇప్పటికే సరిచేశారు. కాఫర్ డ్యామ్ మరమ్మత్తు చేసిన అంశంపై వివరాలను తెలియజేస్తూ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు.

# కూతురి నిశ్చితార్థం.. పార్టీ చొక్కాతో కన్నతండ్రి!

పాలకొల్లు (చైతన్యరథం): ప్రజా జీవితంలో రాజకీయ నాయకులకు కొన్ని సిద్ధాంతాలు, నిబద్ధతలు ఉంటాయి. ఆ నిబద్ధతను జీవితంలో ప్రతి సందర్భంలోనూ పాటించడం చాలా అరుదుగా చూస్తుంటాం. అలాంటి అరుదైన వ్యక్తిత్వం జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుది. తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, రాష్ట్ర మంత్రిగా ఆయన దైనందిన జీవితంలో నిత్యం పసుపు చొక్కాలోనే కనిపిస్తారు. ఇది కేవలం ఒక పార్టీ రంగు మాత్రమే కాదు, ఆయన ఆశయాలకు, ఆదర్శాలకు ప్రతీక.తాజాగా, తన ఏకైక కుమార్తె వివాహ నిశ్చితార్థం లాంటి అత్యంత ముఖ్యమైన వ్యక్తిగత సందర్భంలో కూడా నిమ్మల రామానాయుడు అదే పసుపు చొక్కాతో కనిపించడం ఆయన నిబద్ధతకు, పార్టీ పట్ల ఆయనకున్న అచంచలమైన విశ్వాసానికి నిదర్శనం. ఒక తండ్రిగా ఆయన వ్యక్తిగత సంతోషాన్ని పంచుకునే సందర్భంలోనూ తాను నమ్ముకున్న పార్టీ రంగును వదులుకోకపోవడం అభినందనీయం.

ఆ నైజం వ్యక్తిత్వాన్ని, ప్రజా సేవకుడిగా ఆయనకున్న అంకితభావాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. మంత్రిగా, శాసనసభ్యుడిగా ఆయన ప్రజలకు ఎంత నిబద్ధతతో సేవ చేస్తారో, అదే నిబద్ధతను తన వ్యక్తిగత జీవితంలో కూడా పాటిస్తారు. డాక్టర్ నిమ్మల రామానాయుడు నిబద్ధత నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం.



# ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్



- వాయుగుండంగా మారనున్న అల్పపీడనం
- రేపు తీరందాటే అవకాశం
- కోస్తాకు భారీ వర్షసూచన

అమరావతి (చైతన్యరథం): దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మరో 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నెల 19న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతం మధ్య తీరం దాటవచ్చని సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. విశాఖ, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.

కాగా సోమవారం పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశాకు ఆనుకుని వాయవ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. మరోవైపు, ఈనెల 24న వాయవ్య బంగాళాఖాతంలో ఇంకో అల్పపీడనం ఏర్పడనుందని అధికారులు తెలిపారు.

## అవినీతి, అక్రమాలపై

# ప్రశ్నించినందుకే..!

- కేజీబీవీ ప్రిన్సిపాల్ తప్పుడు ఆరోపణలు
- గతంలో సస్పెండ్ కూడా అయ్యారు
- వైసీపీ నేతలతో కలిసి నాపై కుట్ర
- ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): కేజీవీబీ ప్రిన్సిపాల్‌ను వేధింపులకు గురిచేసినట్లు తనపై వస్తున్న ఆరోపణలను శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ నిర్ద్వందంగా ఖండించారు. పొందూరు కేజీబీవీ ప్రిన్సిపల్ చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలేనని స్పష్టం చేశారు. కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నించినందుకే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. విద్యార్థినుల అడ్మిషన్లకు అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, వారికి ఉపయోగించాల్సిన నిత్యావసరాలను దారి మళ్లించడం వంటి అంశాలను ప్రశ్నించినందుకు, వైసీపీ నేతలతో కలిసి ప్రిన్సిపల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. “తల్లికి వందనం” కార్యక్రమంపై ముగ్గురు ప్రిన్సిపాల్స్‌తో ఒకేసారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, కేవలం పొందూరు కేజీబీవీ ప్రిన్సిపల్‌తోనే వీడియో కాల్ తీసుకున్నట్లు అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. విద్యార్థినులతో ఇంట్లో పనులు చేయించుకోవడం, మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కోసం విద్యార్థినుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రుల ఫిర్యాదుల ఆధారంగా మాత్రమే తాను ప్రశ్నించానన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి, గతంలో సస్పెండ్ సైతం అయిన చరిత్ర ఉన్న ఆ ప్రిన్సిపాల్‌ను అడ్డుపెట్టుకొని తనపై బురదజల్లేందుకు వైసీపీ నేతలు కుట్ర చేస్తున్నారన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న తాను తిరిగి రాగానే పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తానని కూన రవికుమార్ స్పష్టం చేశారు.

# నేను ఎన్టీఆర్ అభిమానిని

- జూనియర్ ఎన్టీఆర్‌ను దూషించలేదు
- ఆ ఆడియోలు బోగస్, ఎస్పీకి ఫిర్యాదు చేశా
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం (చైతన్యరథం): జూనియర్ ఎన్టీఆర్‌ను దూషించినట్లుగా తనపై వచ్చిన ఆరోపణలను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. తాను ఫోన్‌లో మాట్లాడినట్లుగా తప్పుడు ఆడియో ప్రచారం చేస్తున్నారన్నారు. ఆ ఆడియో కాల్స్ నావి కాదు... రాజకీయ కుట్రలో ఇదంతా భాగంగానే చేస్తున్నార. గత 16 నెలలుగా అర్బన్ నియోజకవర్గంలో నాపై కుట్రలు జరుగుతున్నాయి. నేను మొదటి నుంచి నందమూరి కుటుంబానికి అభిమానిని. బాలకృష్ణ, ఎన్టీఆర్ సినిమాలంటే ఇష్టంగా చూసేవాడిని. కానీ నేను జూనియర్ ఎన్టీఆర్‌ను దూషిస్తున్నట్టుగా నకిలీ ఆడియో కాల్స్ సృష్టించారు. ఈ ఆడియో కాల్స్ ఓ బోగస్. అదంతా తప్పుడు ప్రచారం. దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశాను. కచ్చితంగా పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటారు. ఈ ఆడియో కాల్స్ వల్ల జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మనసు నొచ్చుకొని ఉంటే.. నా వైపు నుంచి క్షమాపణ చెబుతున్నాను. నా ప్రమేయం లేకున్నప్పటికీ ఇందులో నా పేరు ప్రస్తావించారు కాబట్టి.. ఈ క్షమాపణలు చెబుతున్నాను. నారా, నందమూరి కుటుంబాలకు తాను ఎప్పటికీ విధేయుడునేనని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆందోళనపై స్పందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ వివాదానికి సంబంధించి తన వివరణను ఆయన వీడియో రూపంలో తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా విడుదల చేశారు.



# తడిసి ముద్దయిన ఉత్తరాంధ్ర



## నీటి మడుగుల్లో విశాఖ వీధులు

విశాఖపట్నం, (చైతన్యరథం): దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశముందని, మంగళవారం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతం మధ్య తీరం దాటవచ్చని వాతావరణ కేంద్రం డైరెక్టర్ భారతి సవ్వడి తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. విశాఖ, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.



## పర్యావరణ పరిరక్షణవైపు అడుగులు

అనకాపల్లి, (చైతన్యరథం): దేవాలయాల ప్రాంగణాల్లో ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ను నిషేధిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఇటీవల ఉత్తర్వులు విడుదల చేశారు. దీనితో అనకాపల్లి నూకాలమ్మ ఆలయంలో ప్లాస్టిక్ నిషేధం వైపు అడుగులు పడుతున్నాయి. అందుకు అనుగుణంగా నూకాలమ్మ కోవెల్లో ప్లాస్టిక్ నిషేధం పక్కాగా అమలు చేయాలని దేవాదాయశాఖ. జిల్లా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆలయంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు.. ఆది. మంగళ, గురువారాల్లో 400 నుంచి 500 మంది, ఇతర రోజుల్లో 200 నుంచి 300 మంది భక్తులకు ఉచితంగా భోజనాలు పెడతారు. ఇంతవరకు స్టీల్ ప్లేట్లలో ప్లాస్టిక్ కవర్లు పెట్టి భోజనాలు వడ్డించేవారు. ఇప్పుడు అరిటి ఆకుల్లో వడ్డిస్తున్నారు. భక్తులకు ఉచితంగా ఇచ్చే ప్రసాదాలను ఆకులతో తయారీ చేసే చిన్నప్లేట్లు, కప్పుల్లో అందిస్తున్నారు. అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో ప్లాస్టిక్ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి సుధారాణి ఇటీవల ఆలయ సిబ్బంది. అమ్మవారికి పూజా సామగ్రి అమ్మకాలు చేసే వ్యాపారులతో చర్చించారు. ప్లాస్టిక్ నిషేధంపై భక్తులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచితచారు. ప్లాస్టిక్ రహిత ఆలయంగా రూపుదిద్దేందుకు అందరూ సహకరించాలన్నారు.



## టీడీపీ సభ్యత్వంతో బాధిత కుటుంబాలకు భరోసా

### రూ.5లక్షల చెక్కును అందించిన ఎమ్మెల్యే కళావెంకటరావు



రాజాం, (చైతన్యరథం): కార్యకర్తలను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించుకోవడం తప్ప వారి మంచి చెడుల గురించి రాజకీయ పార్టీలు గానీ, ఆయా పార్టీల అధినేతలుగానీ పట్టించుకున్న సందర్భాలు అరుదని అటువంటిది దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు పేర్కొన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడి మండలం, వెదుల్లవలస గ్రామానికి చెందిన మల్లు సూర్యనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందడంతో ఇటీవల ఆ గ్రామంలో పర్యటించిన టీడీపీ యువనాయకుడు రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు దృష్టికి బాధిత కుటుంబ సభ్యులు తీసికెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావుకు తెలియజేశారు. ఆయన చొరవతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు రాజాం నివాస కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు మెచ్చి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోటి మందికి పైగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేవలం రూ.100 తో సభ్యత్వాన్ని పొందారన్నారు. ఒకేసారి కోటి మందికి బీమా చేసిన ఘనత జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్దని అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా, వైద్యం, ఉపాధి తదితర సంస్కరణలు చేపడుతున్నారని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలనే బాధిత కుటుంబానికి పార్టీ అండగా నిలబడిందని అన్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గరివిడి మండల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలకు సెలవులు

### ప్రకటించిన కలెక్టర్ దినేష్ కుమార్

విశాఖపట్నం, (చైతన్యరథం): ఉత్తరాంధ్రలో భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా విశాఖ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోనూ విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు.









# ఎమ్మెల్యే బుచ్చియ్య ఆధ్వర్యంలో రైతురథం ర్యాలీ

## బుచ్చియ్యను పలకరించిన మంత్రి లోకేశ్.. తాతయ్యా ఆరోగ్యం జాగ్రత్త అంటూ సూచన

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసినందుకు కృతజ్ఞతగా రాజమండ్రి రూరల్ శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి రైతురథం ( ట్రాక్టర్ ) ర్యాలీ నిర్వహించారు. ఆదివారం కడియం నుండి మొదలు పెట్టిన రైతురథం ట్రాక్టర్ ర్యాలీ వేమగిరి, ధవళేశ్వరం, కోటిపల్లి బస్ స్టాండ్, బస్ స్టాండ్, మోరంపూడి సెంటర్, బొమ్మూరు వరకు జరిగింది. ర్యాలీ బొమ్మూరు వచ్చే సమయానికి అనుకోకుండా అటుగా వెళు తున్న విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రావడం, బుచ్చయ్య చౌదరితో మాట్లాడుతూ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా తిరుగుతున్నారు... తాతయ్య ఆరోగ్యం జాగ్రత్త అని చెప్పి వెళ్ళారు. బొమ్మూరు సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ర్యాలీ ముగించారు. ఉదయం నుండి వర్షం వస్తున్న లెక్కచెయకుండా రైతులు, టీడీపీ, జనసేన, బీజేపీ, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అందరికీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ రాజమండ్రి మార్కెట్ కమిటీ చైర్మన్ మార్ని వాసుదేవ్, కడియం వెలుగుబంటి ప్రసాద్, రాజమండ్రి రూరల్ టీడీపీ అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, తొర్రేడు



నుంచి కురుకూరి కిషోర్, వెలుగుబంటి రఘురామ్, నున్న కృష్ణ, అన్నందేవుల చంటి, మజ్జి పద్మావతి, మార్గాని సత్యనారాయణ, బోడపాటి గోపి, నిమ్మలపూడి రామకృష్ణ, దుద్దుపూడి రమేష్, బొప్పన నాగేశ్వరావు, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, బొప్పన శ్రీనివాస్, మట్టా శ్రీనివాస్, గంగిన జాహ్నవి, బిందు, రైతులు తమ ట్రాక్టర్లతో ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# పర్యాటక ప్రదేశాల్లో విడిది ఇళ్ళు

## గిరిశిఖరాలు, ప్రఖ్యాత ప్రదేశాల్లో పాత ఇళ్ల కోసం అధికారుల అన్వేషణ

### సందర్శకులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పర్యాటక శాఖ ప్రణాళికలు

విజయనగరం, (చైతన్యరథం): పర్యాటక ప్రదేశాలను సందర్శించే వారి కోసం విడిదిళ్లు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ పర్యాటకాభివృద్ధి సంస్థ యోచిస్తోంది. ప్రకృతి అందాలు తిలకించిన వారికి సొంతింట్లో ఉన్న అనుభూతి కలిగించేందుకు హెూం స్టే విధానాన్ని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకురానుంది. పొరుగు రాష్ట్రాల్లో విజయవంతం అవుతున్న దీన్ని మన రాష్ట్రంలో అమలుకు పర్యాటకాభివృద్ధి సంస్థ ప్రతిపాదించగా ప్రభుత్వం ఆమోదించింది. దీన్ని జిల్లాలోని ఔత్సాహికులు అందిపుచ్చుకుని పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.

'హెూం స్తే'తో ఇతర రాష్ట్రాలు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి తక్కువ ధరలో అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. దీనివల్ల ఈ ప్రాంతవాసులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావిస్తోంది. అపార్ట్మెంట్ ఫ్లాటను విడిది గృహంగా మార్చి ఆన్లైన్లో బుకింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. రోజుకు రూ.2 వేల వరకు అద్దె రూపంలో వసూలు చేస్తున్నారు. ఇందులో బస చేసే వారికి ప్రత్యేకంగా వంట గది సౌకర్యం కల్పించారు. మరికొంత మంది స్థిరాస్తి వ్యాపారులు తమ లేఔట్లలో నిర్మించిన ఫామ్ హౌస్లను కూడా పర్యాటకులు, సందర్శకులకు అద్దెకు ఇవ్వాలని యోచిస్తున్నారు.

#### గిరిశిఖరాల్లో పాత ఇళ్ల పరిశీలన

మన్యం వాతావరణం ఆస్వాదించేందుకు జిల్లాలోని భోగాపురం తీరప్రాంతంలో బీచ్ రిసార్ట్, శృంగవరపుకోట ప్రాంతంలో జంగిల్ రిసార్ట్స్ కు పర్యాటకుల తాకిడి పెరుగుతోంది. ఒకప్పుడు నగరాలకు మాత్రమే పర్యాటకులు వచ్చేవారు. ఇప్పుడు గిరి శిఖర ప్రాంతాలను సైతం ఎంపిక చేసుకుంటున్నారు. సందర్శకులకు ప్రకృతి అందాలతో పాటు ఆయా ప్రాంతాల స్థితిగతులను స్వయంగా తిలకించామనే అనుభూతి కలుగుతుంది. దీనికి పాత ఇళ్లను హెూం స్టేకు. ఉపయోగించాలన్నది అధికారుల ఆలోచను ఇప్పటికే ఎంపిక చేసిన ఇళ్లను ఏపీ టూరిజం అధికారుల బృందం పరిశీలించనుంది. పాత ఇళ్ల స్థితిగతులు, హెూం స్టేకు అనుకూలంగా ఎలా తీర్చిదిద్దాలన్న కోణంలో అధ్యయనం జరుగుతోంది. ఈ కొత్త విధానంతో పర్యాటక అభివృద్ధితో పాటు గిరిజనులకు ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. పురాతన కళానైపుణ్యంతో నిర్మించిన ఇళ్లపై దృష్టి సారించింది. పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించి విజయవంతమైతే విస్తరించడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేసే అవకాశం ఉంది. ప్రాజెక్టు అమలులో సందర్శకుల సంతృప్తి ప్రధానమని అధికారులు చెబుతున్నారు.

విడిది గృహాలు అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం



# కొల్లేరు ఉగ్రరూపం

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పడవ ప్రయాణం

కైకలూరు, (చైతన్యరథం): పెద్దఎత్తున వస్తున్న వరద నీటితో కొల్లేరు ఉగ్రరూపం దాల్చింది. 64 ప్రధాన డ్రెయిన్ల ద్వారా ఒకేసారి పెద్దఎత్తున నీరు కొల్లేరులోకి చేరడంతో నిండు కుండలా తయారైంది. ఇన్ఫ్లో ఎక్కువ ఉండటం అవుట్ తక్కువగా ఉండటంతో గ్రామాల సరిహద్దుల వరకు నీరు చేరింది. పెదఎడ్లగాడి వద్ద భారీ ఎత్తున గుర్రపు డెక్క, తూడు అడ్డంగా ఉండటం వల్ల వంతెన పటిష్టత దెబ్బతినడంతో పాటు నీటి ప్రవాహానికి అడ్డుగోడలా మారింది. మరోపక్క కొల్లేరు సముద్ర ముఖ ద్వారం ఉప్పుటేరు ఆక్రమణలతో కుచించుకు పోయింది. పై నుంచి వస్తున్న ప్రవాహం అదే స్థాయిలో సముద్రంలో కలవకపోవడంతో గ్రామాలకు వరద ముప్పు పెరుగుతోంది. నియోజకవర్గంలోని కొల్లేరు లంక గ్రామాల్లో వరద తాకిడి పెరుగుతోంది. కొల్లేరులోకి ఒకేసారి పెద్దఎత్తున నీరు వచ్చి చేరుతుండటంతో లంక గ్రామాలు చిగురుటాకుల్లా వణికిపోతున్నాయి. అంతకంతకు నీటి ఉధృతి పెరగడంతో ఇళ్లలోకి నీరు వచ్చిచేరుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. పెదఎడ్లగాడి వంతెన నుంచి పెనుమాకలంక వెళ్లే ప్రధాన రహదారి వరద నీటిలో చిక్కుకుంది. సుమారు వంద మీటర్లలో కొల్లేరు నీరు రోడ్డుపై నుంచి వెళు ్తండటంతో వాహనదారులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పెనుమాకలంక, నందిగామలంక, ఇంగిలిపాకలంక రోడ్డు మార్గాలు తెగిపోయాయి. కైకలూరు నుంచి ఏలూరు గ్రామీణ మండలం కోమటిలంక రోడ్డు మార్గం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. నాటు పడవలపై గ్రామస్థులు ప్రయాణాలు చేస్తున్నారు. పెద ఎడ్లగాడి వంతెన వద్ద ప్రవహిస్తున్న 8 అడుగుల ప్రవాహం 11 అడుగులకు చేరితే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుంది.



# స్త్రీ శక్తి పథకంపై మాట్లాడే దమ్ముందా

## వైసీపీ నేతలకు మాజీమంత్రి ప్రత్తిపాటి సవాలు



చిలకలూరిపేట, (చైతన్యరథం): ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు, నాయకులు, ప్రజల సంతృప్తి.. సంతోషం పెంచేలా పనిచేసినప్పుడే వారు చేసిన మంచి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం లక్షలాది నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్న రాజకీయ నిరుద్యోగులకు ప్రజలే తగిన విధంగా బుద్ధిచెప్పాలన్నారు. ఆదివారం తన నివాసంలో నాదెండ్ల మండలంలోని పలుగ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు ప్రత్తిపాటి రూ.18.21 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంపై మహిళల మధ్య మాట్లాడే ధైర్యం వైసీపీనేతలకు ఉందా అని సవాలు విసిరారు. ఆడబిడ్డల మనసులు గెలిచిన స్త్రీశక్తి పథకంపై వైసీపీ నేతలు కావాలనే బురదజల్లుతున్నారన్నారు. సుపరిపాలన.. సూపర్-6 అమలుతో చంద్రబాబు గ్రాఫ్ ఆకాశాన్ని తాకుతుంటే .. పులివెందుల ఓటర్లు ఇచ్చిన షాక్‌తో జగన్ గ్రాఫ్ నేలవాలిందని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమిప్రభుత్వానికి మహిళల్లో మంచిపేరు రావడాన్ని సహించలేకనే వైసీపీనేతలు స్త్రీశక్తి పథకంలో తప్పులు వెతికే పనిలో పడ్డారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలోని చిన్నచిన్న లోపాల్ని పట్టుకొని వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం గోరంత అయితే పథకం అమలుతో రెండ్రోజుల్లోనే చంద్రబాబు పట్ల మహిళల్లో ఏర్పడిన అభిమానం కొండంత అని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు సంక్షేమంలో లొసుగులు వెతికే శ్రద్ధలో పావువంతు వైసీపీనేతలు తమ నాయకుడి మానసిక జాడ్యంపై పెట్టాలి. చంద్రబాబు అమలు చేస్తున్న సంక్షేమపథకాల్లో లొసుగులు వెతకడంపై పెట్టే శ్రద్ధలో పావు వంతు, వైసీపీనేతలు తమ నాయకుడి మానసిక జాడ్యాన్ని సరిచేయడంపై పెడితే మంచిదని ప్రత్తిపాటి చురకలంటించారు. స్త్రీ శక్తి పథకం సరిగా అమలు కావడం లేదనే వారు, మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ, వారి సమక్షంలోనే చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను తప్పుపట్టాలని, అలా మాట్లాడే ధైర్యం వైసీపీనేతలకు ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. కొన్ని బస్సుల్లోనే ఉచిత ప్రయాణం కల్పించారన్న వైసీపీనేతలు గతంలో జగన్ అమలుచేసిన బటన్ నొక్కుడు మోసాలపై పెదవి విప్పాలన్నారు. పేద, మధ్యతరగతి మహిళలు ఎక్కువగా ప్రయాణించే బస్సుల్నే ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పథకంలో చేర్చిందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మోసపూరిత సంక్షేమంతో ప్రజల్ని దోచుకొని, పథకాల ముసుగులో కుంభకోణాలకు పాల్పడినందుకే ప్రజలు తమకు డిపాజిట్లు రాకుండా చేశారనే పచ్చినిజం వైసీపీనేతలకు ఇప్పటికీ మింగుడుపడటం లేదని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, నాదెండ్ల మండలం నాయకులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# సాగర్‌కు పోటెత్తిన వరద

నాగార్జునసాగర్, (చైతన్యరథం): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగరుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు 22 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ స్పిల్వే ద్వారా 171 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఇన్లో 1.98 లక్షల క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2.13 లక్షల క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 587 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి స్థాయి సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 305 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# గుడివాడ అభివృద్ధికి మంత్రి లోకేష్ భరోసా

## ఎమ్మెల్యే అభ్యర్థనపై సానుకూల స్పందన



గుడివాడ ఆగస్టు 16:గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఏపీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని ఆయన స్వగృహంలో మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై రూపొందించిన అంచనాల నివేదికలు, పలు సమస్యల వినతులను అందచేశారు. ఎమ్మెల్యే రాము విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్... అభివృద్ధి పనులకు నిధుల మంజూరు సమస్యల చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే రాముకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే రాముతో గుడివాడ ఏఎన్ఆర్ కళాశాల కమిటీ సభ్యులు కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా లోకేష్ ఆహ్వానించగా.... హాజరవుతానని కమిటీ సభ్యులకు మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. లోకేష్ కు అందించిన ముఖ్య ప్రతిపాదనల వివరాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాకు తెలియజేశారు... గుడ్లవల్లేరు మండలంలోని డోకిపర్రు రహదారి.. నందివాడలోని పోలుకొండ రోడ్డు, కంకిపాడు రోడ్డు, మోటూరు - రుద్రపాక రోడ్ల అభివృద్ధి పనులపై రూపొందించిన అంచనాల నివేదికలను మంత్రి లోకేష్‌కు అందించామన్నారు. అత్యవసర సమస్యగా భావించి గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని, నియోజకవర్గంలోని 98 పాఠశాలల భవనాలకు అత్యవసరం మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. అభివృద్ధి పనులతో పాటుగా కేఈ డివిజన్ ఆఫీస్ గుడివాడ మార్చడం, గుడివాడ ఆర్టీవో కార్యాలయానికి ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటు, ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశానన్నారు. 1994 లో స్థాపించిన ప్రభుత్వ ఐటిఐ కళాశాలను అప్ గ్రేడ్ చేయడం, గుడ్లవల్లేరు మండలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, నియోజకవర్గంలో 77 సచివాలయ కార్యదర్శుల స్థానాలు భర్తీ చేయడంపై వినతి పత్రాలు అందించామన్నారు.తన ప్రతిపాదనలపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని... ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించడమే కాకుండా, అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు లోకేష్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్న మంత్రి లోకేష్ కు.... గుడివాడ ప్రజానీకం తరపున ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ అభివృద్ధి లక్ష్యంగా రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.

# కష్టపడి పనిచేసిన వారికి పదవులు

## అట్టహాసంగా గన్నవరం ఏఎంసీ పాలకవర్గ ప్రమాణస్వీకారం



గన్నవరం, (చైతన్యరథం): గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు (నరసయ్య), ఉపాధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరావు ఇతర పాలకవర్గ సభ్యులతో ఆదివారం ఉదయం గన్నవరం మార్కెట్ యార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టీడీపీ నాయకులు బచ్చుల బోసు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన వారికి కులమతాలకు అతీతంగా పదవులు ఇస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గం లోని పార్టీ పదవుల్లో ఎక్కువ శాతం బీసీ, ఎస్సీ,ఎస్టీ,సామాజిక వర్గాలకు ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వద్రణం హరిబాబు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తులు ఎదుర్కొని పార్టీ కోసం పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ పరంగాను నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మంచిని ఆదరించి చెడ్డ వ్యక్తుల దూరంగా పెడతారని చెప్పారు ఏఎంసి చైర్మన్ గా నరసయ్య అన్ని విధాలా అర్హుడని పేర్కొన్నారు. ఆయన ఇంటిపై దాడి చేసి కార్లు ధ్వంసం చేసినా వెనకడుగు వేయకుండా గత ఎన్నికల్లో అరాచక శక్తులకు ఎదురు నిలిచి పోరాటం చేశారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధనరావు మాట్లాడుతూ నూతన పాలకవర్గం రైతులకు చేదోడువాదోడుగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నూతన పాలకవర్గం ప్రస్తుతం రూ. 6.5 కోట్ల ఆదాయాన్ని సంవత్సర కాలంలో 8.30 కోట్లకి పెంచేలా పనిచేయాలని, టీడీపీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు. గన్నవరం నియోజకవర్గంలో జనసేన, టిడిపి వేరు కాదని రెండు పార్టీలు ఒక్కటిగా కలిసి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 2019 ఎన్నికల్లో తాను వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ఇదే గూడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ తదితరులు, తన ఓటమికి ఎంతగానో కృషి చేశారని వారిద్దరి వల్లే తాను ఓటమి చెందానని తెలిపారు. 2024 ఎన్నికల్లో అంతకన్నా రెట్టించిన ఉత్సాహంతో తనను గెలిపించేందుకు పనిచేశారని, నరసయ్యను పార్టీ మారాలని వైసిపి నాయకులు ఎంత ఇబ్బంది పెట్టినా వేరవక టిడిపికి పనిచేశారని గుర్తు చేశారు. పులివెందుల కన్నా దారుణంగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో అరాచక శక్తులను అడ్డుకొని గన్నవరంలో విజయాన్ని కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నరసయ్యకు పదవి రావటానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షులు మాధవ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, టిడిపి నాయకులు బచ్చుల బోస్ లకు రాష్ట్ర స్థాయిలో పదవులు ఇవ్వాలని ఇప్పటికే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. టిడిపికి కంచుకోటగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో పార్టీని మరింత ప్రతిష్టపరిచేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు ఇప్పటికే 7వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వివరించారు రానున్న నాలుగేళ్ల కాలంలో గన్నవరాన్ని



అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని యార్లగడ్డ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బిజెపి రైతు మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, టీడీపీ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, దొంతు చిన్న, గూడపాటి తులసిమోహన్, దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్నరామారావు,వేములపల్లి శ్రీనివాసరావు, మూల్పూరి సాయి కళ్యాణి, కలపాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పాలకవర్గ చైర్మన్ నరసయ్యతోపాటు వివిధ ప్రాంతాల నుంచి పాలకవర్గ సభ్యులు ర్యాలీగా గన్నవరం చేరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన యార్లగడ్డకు నాయకులు కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, 14 నెలల్లోనే సూపర్ సిక్స్ పథకాల అమలు, సొసైటీలు అన్నదాతలకు ఉత్తమ సేవలందించాలి, రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయి**



కోవూరు, (చైతన్యరథం): అన్నం పెట్టే అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఇందుకూరుపేటలో ఉన్న అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ సొసైటీ చైర్మన్, డైరెక్టర్లుగా ప్రమాణం స్వీకారం చేసిన వారు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని ఆమె అన్నారు. అమరేంద్ర రెడ్డికి ఎలక్షన్ టైం లో మంచి పదవి ఇవ్వాలని ఆలోచించామని, కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి అని, అందుకే సొసైటీ చైర్మన్‌గా నియమించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవతో రైతుల ఖాతాలో నగదు జమ చేశారని, తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. ఇటీవల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మాట నిలబెట్టుకున్నారని వెల్లడించారు. సహకార బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. రైతులకు ఎరువులు, పురుగుమందులు, మరియు ఆక్వా సాగు అధికంగా ఉన్న ప్రాంతాల్లో రైతులకు చేపల మేతలు కూడా సొసైటీ అందిస్తుందని చెప్పారు. కొత్త ఛైర్మన్ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతుల ప్రయోజనాలను కాపాడుతూ అభివృద్ధికి పాటుపడతారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బ్యాంక్ చైర్మన్ గండవరపు అమర్నాథ్ రెడ్డి, డైరెక్టర్ పెనుబల్లి కృష్ణ చైతన్య, డైరెక్టర్ శూదలగుంట ప్రేమలత, జడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఇందుకూరుపేట మండలాధ్యక్షుడు పవన్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు రావిళ్ళ వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ పాదయాత్రకు ఎమ్మెల్యే ముత్తుముల సంఘీభావం

గిద్దలూరు, (చైతన్యరథం): కొమరోలు మండలం, అక్కపల్లె గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు, గిద్దలూరు శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి గారి వీరాభిమానులు దాసరి హరినాథ్, మారె రమణ లు 2024 ఎన్నికల్లో గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా, తాము తిరుమలకు పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకుంటామని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కోరుకున్నారు. తమ మొక్కు తీర్చుకుందుకు ఆదివారం ఉదయం అక్కపల్లె గ్రామంలోని శ్రీ రాముల వారి ఆలయం నుండి తమ పాదయాత్రను ప్రారంభించగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పూలమాల శాలువాలతో సన్మానించి పాదయాత్రలో పాల్గొని వారికీ సంఘీభావం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ బిజ్జం రవీంద్రారెడ్డి, బిజ్జాల తిరుమల రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే విజేతలకు బహుమతులు




ఒంగోలు, (చైతన్యరథం): నగరంలోని మినీ స్టేడియంలో జరిగిన అల్ ఇండియా కరేట్ ఛాంపియంషిప్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందచేసిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్, ఒంగోలు శాసనసభ్యుడు దామాచర్ల జనార్ధన్ రావు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి, ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యా, మండవ మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘాలు రైతు సేవా కేంద్రాలుగా పనిచేయాలి

**కొత్త పాలకవర్గ సభ్యులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పిలుపు**

దర్శి, (చైతన్యరథం): కొత్తగా నియమితులైన సొసైటీ అధ్యక్షుల ను శనివారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా సొసైటీలు పనిచేయాలని, సిబ్బందితో సమన్వయం చేసుకొని పాలకవర్గం రైతులకు సేవ చేయాలని ఆమె కోరారు. రుణాల మంజూరు, తిరిగి చెల్లింపులు, బకాయిల వసూలు వంటి కార్యక్రమాలలో రైతులను నొప్పించవద్దని ఆమె సూచించారు. సొసైటీలను బలోపేతంగా ఉంచాల్సిన బాధ్యతను రైతులకు అవగాహన కల్పించి రైతులకు సేవా కేంద్రాలుగా సొసైటీలు పనిచేయాలన్నారు. రుణాల మంజూరులో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని ఆమె కోరారు. అదేవిధంగా సొసైటీల ద్వారా వచ్చే ఎరువులు, విత్తనాలు సక్రమంగా రైతులకు అందేందుకు కృషి చేయాలన్నారు. మన కూటమి ప్రభుత్వంలో మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు రైతుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని రైతులకు తెలియజేయాలన్నారు. మంచి చేయాలన్న పాలకులతో పాటు వరుణ దేవుడు కరుణ కూడా తోడైందని సకాలంలో వర్షాలు పడ్డాయని డ్యాములన్ని నిండాయని రైతులకు ఈ ఏడాది వ్యవసాయం లాభసాటిగా ఉండేందుకు సొసైటీలు, వ్యవసాయ అధికారులు, ఎన్ఎస్పీ అధికారులు సమష్టిగా పనిచేసి రైతులకు అండగా నిలవాలని డాక్టర్ లక్ష్మి కోరారు. నూతనంగా ఎన్నికైన కే చంద్రశేఖర్ బాబు, దామ కృష్ణ, పి శ్రీనివాస్ రెడ్డి, మేదరమెట్ల వీరనారాయణ, బిజీ అంజయ్య, కాటూరి గురవయ్య, బొప్పుడువారిపాలెం: కే రామాంజనేయులు, వి సుబ్బయ్య, మన్నేపల్లి: జి రమణారెడ్డి, వి చిన్న చెన్నయ్య, పి సీతారామయ్యపాలెం, మన్యం నాగేశ్వరరావు, కాట్రాజు చిన్న వెంకయ్యలను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం లో ఐదు మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం ఓబుల్ రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మహిళా నాయకురాలు శోభారాణి మరియు నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్నారు కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.



# మాట చెప్పాం... చేసి చూపించాం

**పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి , ఏడాదిలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ చేశాం, రాష్ట్రానికి ఆదాయ మార్గాలు అన్వేషిస్తూ.. సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి, వైకాపా చేసిన తప్పుడు కార్యక్రమాల సరిదిద్దేందుకే సమయం సరిపోతోంది, చిత్తశుద్ధితో పని చేసి చెప్పిన పనులన్నీ పూర్తి చేస్తాం, పలమనేరులో ఎమ్మెల్యే అమర్ ఆధ్వర్యంలో రైతుల భారీ ట్రాక్టర్ ర్యాలీ**

పలమనేరు, (చైతన్యరథం): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కుటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన హామీలను ఏడాదిలోనే చేసి చూపామని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పలమనేరులో ఆదివారం నియోజకవర్గంలోని రైతులు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పెద్ద చెరువు నుంచి మార్కెట్ యార్డ్ వరకు వందలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన రైతు సంబరాల సభలో ఆయన ప్రసంగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చి రైతులతో మమేకం కావడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగా పింఛన్లకు సంబంధించి చెప్పిన మాట ప్రకారం నాలుగు వేలకు పెంచడమే కాక అధికారం చేపట్టిన వెంటనే అమలు చేశామన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కబిడ్డకే అమ్మ ఒడి ఇస్తే ఈ ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చి మాట నిలబెట్టుకున్నామన్నారు. రైతు భరోసా కింద గతంలో 14వెలు ఇస్తే ఈ ప్రభుత్వం 20వెలు ఇస్తున్నామన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 15న ఉచిత బస్సు అమలు చేసి చూపామని తెలిపారు. 2019-24లో జగన్ ప్రభుత్వం చేసిన అరాచకాలు అవినీతితో రాష్ట్రం అదా పాతాళానికి తొక్కడంతో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని మళ్లీ గాడీలో పెట్టి కార్యక్రమాలు చేయడానికి ఏడాది పట్టిందని వివరించారు. ఏడాది కాలంలో రైతులకు ఇబ్బందికరమైన

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ని రద్దు పరిచామని, మెగా డీఎస్సీ తదితరాలను అమలు చేశామని గుర్తు చేసారు. పలమనేరులో రైతుల కోసం 33 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ సదుపాయాన్ని కల్పించనున్నామన్నారు. ఇక మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. గతంలో జగన్ ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని మూర డ్రిప్ పైపు కూడా ఇవ్వలేదన్నారు. గతంలో రైతుల సంక్షేమం కోసం హంద్రీనీవా ద్వారా నీళ్లు తీసుకొస్తే ఎన్నికలకు ముందు జగన్ స్టంట్స్ చేసి చూపించి రైతుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని ప్రదర్శించారని విమర్శించారు. నేడు 2వేల కోట్లతో హంద్రీనీవా, గాలేరు- నగరి ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని జగన్ భయానక వాతావరణంలోకి నెట్టేయడంతో పెట్టుబడిదారులు పారిపోయే పరిస్థితి ఏర్పడిందని మళ్ళీ జగన్ ను రానివ్వకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఏదేమైనా గత ప్రభుత్వం చేసిన తప్పుడు కార్యక్రమాలు సరిదిద్దేందుకే సమయం సరిపోతున్నదన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చెప్పిన కార్యక్రమాలన్నీ చేశామని చిత్తశుద్ధితో మాట ప్రకారం పని చేస్తూ సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు ఆర్వి బాలాజీ, రామచంద్ర నాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్,ఆనంద,నాగరాజు రెడ్డి, ఆర్.బి.సి కుట్టి, బిజెపి అధ్యక్షుడు విజయ్ జనసేన నాయకులు దిలీప్ లతో పాటు నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కూటమి పాలనలో తాగునీటి ప్రాజెక్టులు


కడప, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు సక్రమంగా విడుదల చేయకపోవడంతో వైకాపా అధికారం కోల్పోయే సమయానికి పనులన్నీ ఆగిపోయాయి. కేవలం 54 శాతం పనులు మాత్రమే పూర్తి చేసింది. జగన్ కూటమి ప్రభుత్వం



కక్షకు పూనుకుని ఉంటే పులివెందుల నియోజకవర్గం దాహంతో అలమటించాల్సిన పరిస్థితి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెండింగ్ పనులు పూర్తి చేయడానికి చర్యలు చేపట్టి నిధులు సైతం విడుదల చేసింది. పనులు చురుగ్గా సాగుతున్నాయి. పులివెందుల పట్టణానికి నిత్యం తాగునీటి సరఫరా చర్యలు చేపట్టారు. నవంబరు నాటికి పనులు చేయాలనే లక్ష్యంతో గుత్తేదారు సంస్థ శరవేగంగా పనులు చేపట్టింది.

వాటర్గ్రిడ్ ప్రాజెక్టు కింద మొదటి విడతగా రాష్ట్రంలో రూ.12,308 కోట్లతో ఉభయ గోదావరి జిల్లాలు, శ్రీకాకుళంలో ఉద్దానం, ఉమ్మడి గుంటూరులో పల్నాడు, ప్రకాశంలో కనిగిరితో పాటు పులివెందుల నియోజకవర్గాన్ని ఎంపిక చేసింది. పులివెందులకు రూ.480 కోట్లు కేటాయించగా రానున్న 30 ఏళ్ల అవసరాలను తీర్చేలా ప్రతిపాదనలు తయారు చేసి వైకాపా హయాంలో 2020 ఏప్రిల్లో పరిపాలనా అనుమతులిచ్చారు. ప్రాజెక్టు వ్యయంలో కేంద్రం వాటాగా రూ.140 కోట్లు, రాష్ట్రం రూ.160 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.180 వంతున సమకూర్చాలని నిర్ణయించారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నీటిని కేటాయించి 5.01,821 జనాభాకు రోజూ నీటిని అందించాలనే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించారు. వైకాపా ప్రభుత్వం దిగిపోయే సమయానికి రూ.188.60 కోట్ల పనులు మాత్రమే చేపట్టారు. ఆ తర్వాత గుత్తేదారును ఒప్పించి పెండింగ్ పనులు పూర్తి చేసే దిశగా అడుగులు పడ్డాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు రోజుకు 11.60 ఎంఎల్డీల నీటి సరఫరా సామర్థ్యంతో పనులు జరుగుతున్నాయి.శరవేగంగా పనులు: పులివెందుల నియోజకవర్గంలో వాటర్గ్రిడ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రాజెక్టు కాలపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. నిధుల సమస్యలేదు. నియోజకవర్గానికి రాగల 30 ఏళ్ల వరకు నీటి సమస్య లేకుండా శాశ్వత పనులు చేపట్టాం.

# శుంకేశుల ప్రాజెక్టు అధికారుల అప్రమత్తం



కర్నూలు, చైతన్యరథం): సుంకేసుల జలాశయం వద్ద కొన్ని గేట్లు పనిచేయడం లేదన్న

సమాచారంతో జలవనరుల శాఖ ఇంజినీర్లు శనివారం పరుగులు తీశారు. బ్యారేజీ వద్ద 6 గేట్లు పనిచేయడం లేదని, వరదనీటి విడుదలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న సమాచారంతో ఎస్ఈ బాలచంద్రారెడ్డి, డీఈఈ ప్రసాదరావు అక్కడికి వెళ్లారు. ఎలాంటి సమస్య లేదని తెలియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రాజెక్టు 7 గేట్లకు సంబంధించి రోప్ పనులపై ఎస్ఈ ఆరా తీశారు. పనులు ఎందుకు ఆలస్యంగా జరుగుతున్నాయని గుత్తేదారుడిని ప్రశ్నించారు.

## ఆదోనిలో అన్నదాత సుఖీభవ ర్యాలీ

### భారీగా పాల్గొన్న రైతులు

ఆదోని, (చైతన్యరథం): ఆదోని పట్టణంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ ర్యాలీ ఆదివారం నిర్వహించారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి ర్యాలీ కొనసాగింది. భాజపా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథితో పాటు తెదేపా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం.. రైతులకు అండగా నిలబడి ఆదుకుంటుందన్నారు. ఇచ్చిన హామీలలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దక్కిందన్నారు.



# గ్రామాల్లో టీడీపీ నాయకుల పర్యటన



కోవూరు, (చైతన్యరథం): దగదర్తి మండలం, తురిమెర్ల ఎస్టీ కాలనీలో ఈరోజు మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఆహ్వానిస్తూ తమకు అండగా ఉండే నాయకుడు గ్రామంలోకి వచ్చారని వారి సమస్యలను విన్నవించుకున్నారు. మాలేపాటి రవీంద్రనాయుడు ఈ మధ్యకాలంలో తమకు చేసిన ఆర్థిక సహాయ సహకారాలకు కొంతమంది వారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వీరితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల కృష్ణ, వర్ధినేని కృష్ణ, వట్టిగుంట గోపాల్ తురిమెర్ల గ్రామ టిడిపి నాయకులు గండి శేషయ్య, ప్రసాద్, పి చెంచు కృష్ణయ్య, ఏకశిరి సంజీవులు, ఏకశిరి అరుణమ్మ, కొత్తయ్య తదితరులు ఉన్నారు. అదేవిధంగా గండి శివ తండ్రి మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాలేపాటి రవీంద్ర నాయుడు అతనిని ఆర్థికంగా ఆదుకున్నారు.



పెనుకొండ క్యాంపు కార్యాలయంలో వివిధ పనులపై వచ్చిన ప్రజలు, నాయకులు, కార్యకర్తల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత

# వైసీపీని వీడి టీడీపీలోకి...

కడప, (చైతన్యరథం): కడప జిల్లా పెండ్లిమర్రి మండలంలోని నంది మండలం మేజర్ పంచాయతీలో 150 మంది వైసీపీని వీడి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పలువురు తెదేపాలో చేరారు. వారందరినీ ఎమ్మెల్యే చైతన్యరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్డీఏ కూటమి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై పార్టీలో చేరినందుకు వారికి అభినందనలు తెలిపారు.



## జీడిపల్లి రిజర్వాయర్‌కు

# కృష్ణాజలాల విడుదల

అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం జీడిపల్లి జలాశయం నుంచి హంద్రీనీవా కాలువకు అధికారులు కృష్ణా జలాలను విడుదల చేశారు. హంద్రీనీవా సీఈ నాగరాజు, ఎస్ఈ రాజ్ స్వరూప్ కృష్ణా జలాలకు పూజలు చేసి మోటర్లను ఆన్ చేశారు. 200 క్యూసెక్కుల నీటిని కాలువకు విడుదల చేశారు. కాలువ రెండో దశలో లైనింగ్ పనులు పూర్తయ్యాక తొలిసారి నీటిని విడుదల చేశారు. ఈ కాలువల ద్వారా కృష్ణా జలాలు కదిరి సమీపంలోని చర్లపల్లి రిజర్వాయర్లో నిల్వ చేస్తారు.





## మోదీ చాలా ప్రమాదకారి..
# గద్దె దింపాలి

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

సాసారాం: స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా శుక్రవారం ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రశంసించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మండి పడ్డారు. ప్రధాన మంత్రి 'చాలా ప్రమాదకర వ్యక్తి' అని, ఆయనను అధికారం నుంచి తొలగించాలని అన్నారు. బీహార్‌లోని సాసారాంలో ఆదివారంనాడు జరిగిన విపక్ష ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, బీజేపీని అధికారం నుంచి తొలగించేంత వరకూ ప్రజల ఓట్లు, హక్కులు, స్వేచ్ఛకు, చివరకు రాజ్యాంగానికి కూడా భద్రత లేదని అన్నారు. దేశ స్వాతంత్ర్యానికి ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, అలాంటి వ్యక్తులను ప్రధానమంత్రి ఎర్రకోట నుంచి పొడగటం ఏమిటని ఖర్గే ప్రశ్నించారు. 'మీ వాళ్లెవరూ జైలుకు (స్వాతంత్ర్య పోరాటంలో) వెళ్లలేదు. ఉద్యోగాలు కావాలంటూ మీవాళ్లు బ్రిటిష్ వారికి దరఖాస్తులు చేసుకున్నారు. మేము వాళ్లతోనే ఉంటామని కూడా తెగేసి చెప్పారు. అలాంటి వ్యక్తుల పేర్లను ఎర్రకోట నుంచి ప్రధాని ప్రస్తావించడమంటే దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి ఆత్మలకు మీరెలాంటి సమాధానమిస్తారు' అని ఖర్గే నిలదీశారు. ఆ కారణంగానే ఆయన (మోదీ) చాలా ప్రమాదకరమైన వ్యక్తని తాను చెప్పగలనని అన్నారు. ప్రధాని మోదీని గద్దె దింపేంత వరకూ ప్రజల హక్కులకు ముప్పు ఉంటుందని ఖర్గే అన్నారు.

## మరో 15 రోజులే..
### మా తలుపులు తెరిచే ఉంటాయి

### సీఈసీ జ్ఞానేష్‌కుమార్

న్యూఢిల్లీ: బీహార్ ముసాయిదా ఎన్నికల జాబితాలో సవరణలకు మరో 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ అన్నారు. అన్ని పార్టీలకు సమానంగా ఈసీ తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్ కింద ముసాయిదా ఎన్నికల జాబితాపై ఏ రాజకీయ పార్టీకి ఎలాంటి అనుమానులు ఉన్నా తమను సంప్రదించవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలకు సబంధించిన వివిధ అంశాలపై ఆదివారం మధ్యాహ్నం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సీసీటీవీ ఫుటేజ్‌ను షేర్ చేయకపోవడానికి ఓటర్ల ప్రైవేసీని కాపాడాలన్నదే కారణమని సీఈసీ చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్‌ను ఎన్నికల కమిషన్ షేర్‌చేయకపోవడంపై రాహుల్ గాంధీ సారథ్యంలోని పలువిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవకతవకలు చోటు చేసుకోవడమే దానికి కారణమని తప్పుపట్టాయి. దీనిపై సీఈసీ మాట్లాడుతూ, మెషీన్-రిడబుల్ ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి సుప్రీం కోర్టు 2019లో చాలా స్పష్టంగా చెప్పిందని, ఇందువల్ల ఓటర్ల ప్రైవసీకి భంగంకలుగుతుందని అత్యున్నతన్యాయస్థానం పేర్కొందని తెలిపారు. గత కొద్దిరోజులుగా పలువురు ఓటర్ల ఫొటోలు వాడుకుంటూ వాటిని మీడియాకు ఫార్వార్డ్ చేస్తుండటం చూస్తున్నామని, అలాంటప్పుడు మన తల్లులు, ఆడ కూతుళ్ల ఫొటోలతో కూడిన సీసీటీవీ ఫుటేజ్‌ను కమిషన్ షేర్ చేయాలా? అని సీఈసీ ప్రశ్నించారు.

### భార్య ఫోన్ నంబర్ బ్లాక్ చేసిందని..
## నలుగురు పిల్లలను చంపి తండ్రి సూసైడ్

మహారాష్ట్రలోని అహల్యానగర్ జిల్లాలో ఒక షాకింగ్ హత్య కేసు వెలుగులోకి వచ్చింది. కొర్వ్లే గ్రామంలో శనివారం ఒక తండ్రి తన నలుగురు పిల్లలను చంపి ఆపై ఆత్మహత్య చేసుకుని మరణించాడు. మృతులు అరుణ్ సునీల్ కాలే (30), తన కుమార్తె శివాని (9), కుమారులు ప్రేమ్(7), వీర్(6), కబీర్ (5)లుగా పోలీసులు గుర్తించారు. అరుణ్ కాలే అహల్యానగర్ జిల్లాలోని శ్రీగొండ తాలూకాలోని చిఖాలి గ్రామంలో నివసిస్తున్నాడు. అతడి భార్య శిల్ప తన భర్తతో గొడవల కారణంగా ఇంటిని వదిలి నాసిక్ జిల్లా యెయోలా లోని పుట్టింటికి వెళ్లిపోయింది. పిల్లలు మాత్రం అహల్యానగర్‌లోని ఒక పాఠశాలలో చదువుకుంటున్నారు. అరుణ్ ప్రతిరోజూ తన భార్యను తీవ్రంగా కొట్టేవాడు. దీంతో ఆగస్టు 4న అతడి భార్య ఇంటినుంచి వెళ్లిపోయింది. దీనితో కోపంతో ఊగిపోయిన అరుణ్..నువ్వు తిరిగిరాకపోతే పిల్లలను చంపేస్తానని భార్యను బెదిరించాడు. దీంతోముందుగానే శిల్ప తనపిల్లలను భర్తకు అప్పగించవద్దని వారు చదివే స్కూల్‌కు కాల్ చేసింది. కానీ అప్పటికే స్కూల్ నుంచి పిల్లలను తీసుకెళ్లిపోయాడు అరుణ్. ఆ తర్వాత వారంతా ఊరి చివర ఉన్న బావిలో శవాలై తేలారు.

# ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే జాతికి అంకితం

- ప్రారంభించిన నరేంద్ర మోదీ
- దేశంలోనే మొట్టమొదటి 8 లైన్ల అర్బన్ ఎలివేటెడ్ వే
- వికసిత్ భారత్‌కు ఢిల్లీ ఓ నమూనా



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలకమైన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే సెక్షన్, అర్బన్ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్టులను ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభించారు. ఈ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కొత్త రోడ్లు ప్రారంభంతో గురుగ్రామ్ నుంచి ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 20 నిమిషాల్లో చేరుకోవచ్చు. రూ.11,000 కోట్లతో ఈ ప్రాజెక్టులను చేపట్టాను. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను దాదాపు 7,716 కోట్లతో చేపట్టారు. ఢిల్లీ శివారు ప్రాంతాలను కలుపుతూ 76 కిలోమీటర్లు అర్బన్ ఎక్స్ టెన్షన్ రోడ్ కారిడార్ ప్రాజెక్టుతో అనుసంధానం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానితో పాటు రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ వే పేరు ద్వారక అని, ఈ ఈవెంట్ జరుగుతున్నది రోహిణిలోనని, తాను కూడా ద్వారకాధీష్ గడ్డకు చెందిన వాడినని, అంతా కృష్ణమయంగానే కనిపిస్తోందని అన్నారు. ఆగస్టు మాసం ఫ్రీడం, రివల్యూషన్ రంగులతో కలర్ ఫుల్‌గా ఉందన్నారు. ఈరోజు ఢిల్లీలో అభివృద్ధి రివల్యూషన్ కనిపిస్తోందన్నారు. కొద్దిసేపటి క్రితమే ఢిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే,అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్డు అనుసంధానమయ్యాయని చెప్పారు. ఢిల్లీ ఎన్సీఆర్, గురుగావ్ మొత్తానికి ఈ అనుసంధానం ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి దేశ ఆర్థికవ్యవస్థ, స్వయం సమృద్ధి, దేశ ఆత్మస్థైరంపై తాను ఎంతో భరోసా వ్యక్తం చేశానని, యావత్ ప్రపంచం ఇండియా వైపు చూసినప్పుడు వారి మొదటి చూపు ఢిల్లీపై పడుతుందని అన్నారు. అందువల్ల ఢిల్లీని మనం అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దాలని, అందరూ ముక్తకంఠంతో 'ఇది అభివృద్ధి భారతదేశ రాజధాని' అని నినదించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేఖా గుప్తా నాయకత్వంలో ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం యుమునా నదీ జలాల ప్రక్షాళనకు నిరంతరం కృషి చేస్తోందని ప్రధాని చెప్పారు. ఇప్పటికి 16 లక్షల మెట్రిక్ టన్నుల పూడిక తొలగించారని, స్వల్ప వ్యవధిలోనే 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ఢిల్లీలో ప్రారంభించారని, భవిష్యత్తులో ఎలక్ట్రిక్ బస్సులు 2,000కు చేరుతాయన్నారు. గ్రీన్ ఢిల్లీ-క్లీన్ ఢిల్లీ సంకల్పానికి ఈ చర్యలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. చాలా ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత ప్రభుత్వాలు ఏవిధంగా ఢిల్లీని ఎంతగా ధ్వంసం చేసి, వెనుకబాటుకు తీసుకు వెళ్లాయో అంతా చూశామని అన్నారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ఢిల్లీ సిటీని బయటకు తీసుకువచ్చేందుకు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం అంకుంఠిత దీక్షతో పనిచేస్తుందనే నమ్మకం తనకు ఉందని ప్రధాని అన్నారు.

# బీహార్‌లో ఓట్ల చోరీ కానివ్వం

- ఈసీతో కలిసి బీజేపీ కుట్ర
- టెంపీ రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు



పాట్నా: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కొత్త కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం బిహార్‌లోని సాసారాంలో ఓట్ అధికార్ యాత్రను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘంపై ఆయన తీవ్ర ఆరోపణలు సంధించారు. బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ్ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించడం, జోడించడం ద్వారా ఎన్నికల్లో ఓట్లను దొంగిలించడానికి కొత్త కుట్ర జరుగుతోందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించేందుకే తాను ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఇలాగే ఓట్లు చోరీకి గురయ్యాయని ఆందోళన చెందారు. బీహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల దొంగిలించేందుకు కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. దీని ద్వారా దేశ ప్రజలకు ఎన్నికల సంఘం ఎలా ఓట్లను చోరీ చేస్తుందో అర్థమవుతుందని చెప్పారు. అయితే ఓటు చోరీపై తాను ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన తర్వాత.. అఫిడవిట్ సమర్పించాలని తనను ఎన్నికల సంఘం కోరిందన్నారు. కానీ బీజేపీ నేతలు చేసిన ఆరోపణలపై మాత్రం ఎన్నికల సంఘం స్పందించలేదన్నారు. బిహార్‌లో ఓట్లు చోరీని తాము అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి ఓటు ఒకటే అధికారమని తెలిపారు. వారి ఓటును లాక్కొనే అధికారం ఎవరికి లేదన్నారు.

# వివక్షకు తావులేదు.. అన్ని పార్టీలు సమానమే

- తప్పుడు ఆరోపణలకు భయపడం
- ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్




న్యూఢిల్లీ: ఎన్నికల కమిషన్ ఎలాంటి వివక్షకు తావీయదని, తమకు అన్ని పార్టీలు సమానమేనని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. ఎన్నికల కమిషన్ తటస్థంగా ఉంటూ రాజ్యాంగ బాధ్యతలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ విపక్షాల నుంచి ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ఎన్నికల కమిషన్ ఆదివారం మధ్యాహ్నం ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఈసీతో పాటు ఇద్దరు ఎన్నికల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం ఎన్నికల కమిషన్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతే ఏ పార్టీ అయినా పుడుతుందని, అలాంటప్పుడు రాజకీయ పార్టీలపై ఎన్నికల కమిషనర్ ఎలా వివక్ష చూపిస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌కు ఏ పార్టీ పట్ల విముఖత ఉండదని, అన్ని పార్టీలు సమానమేనని చెప్పారు. ఎవరు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా రాజ్యాంగ బాధ్యతల నుంచి ఎన్నికల కమిషన్ వెనక్కు మళ్లే ప్రసక్తే లేదన్నారు. పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు రిజిస్టర్ చేసుకోవాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందని సీఈసీ అన్నారు. తమకు అన్ని పార్టీలు సమానమేనని, చట్టప్రకారం అందర్నీ సమనంగా చూస్తామని వివరించారు.

#### తప్పుడు ఆరోపణలకు భయపడం

బిహార్ ఎస్ఐఆర్‌పై జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ, డబుల్ ఓటింగ్ ఆరోపణలను తోసిపుచ్చారు. ఆరోపణలు చేసేటప్పుడు ప్రూఫ్ ఉండాలని, ప్రూవ్‌లు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. 'కొందరు డబుల్ ఓటింగ్ అంటూ ఆరోపణలు చేస్తున్నారు. ప్రూఫ్ అడిగితే జవాబు ఇవ్వడం లేదు. ఇలాంటి తప్పుడు ఆరోపణలకు ఎన్నికల కమిషన్ కానీ, ఓటర్లు కానీ భయపడరు. దేశ ఓటర్లను లక్ష్యంగా పెట్టుకుని ఎన్నికల కమిషన్ భుజంపై తుపాకి పెట్టే రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయి. పేదలు, ధనికులు, వృద్ధులు, యువకులు, మహిళలు, మతం, సామాజిక-ఆర్థిక హోదా అనే వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ అండగా నిలుస్తోంది. ఇకముందు కూడా నిలుస్తుంది. ఎన్నికల కమిషన్ నిర్భీతిగా వ్యవహరిస్తుంది' అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో భారత పౌరులు మాత్రమే ఓటు వేసేందుకు అర్హులని సీఈసీ చెప్పారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో విదేశీ జాతీయులు ఎవరైనా దరఖాస్తులు సమర్పిస్తే వాళ్లు తమ జాతీయతను తగిన డాక్యుమెంట్లతో సహా రుజువు చేసుకోవాలని, వెరిఫికేషన్ తరువాత నాన్ సిటిజన్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. బీహార్ ఎస్ఐఆర్‌ను విజయవంతం చేసేందుకు ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతిఒక్కరూ కట్టుబడి ఉన్నారని చెప్పారు.

## ఏడురోజులు గడువు.. రాహుల్‌కు ఈసీ అల్టిమేటం

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం సూటిగా స్పందించింది. ఏడు రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలని, లేదంటే దేశానికి క్షమాపణ చెప్పాలని ఆయనకు అల్టిమేటం ఇచ్చింది. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఆ ఆరోపణల్లో నిజం లేనట్టేనని పేర్కొంది. డబుల్ ఓటింగ్‌పై కొందరి ఆరోపణలను ప్రస్తావిస్తూ సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు సరికాదని, ఇలాంటి ఆరోపణలకు దేశంలోని ఓటర్లు, ఎన్నికల కమిషన్ భయపడే ప్రసక్తే లేదన్నారు.

#### నన్నే అడుగుతున్నారెందుకు?

రాహుల్ గాంధీ బిహార్‌లో ఆదివారం ప్రారంభించిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఈసీపై విమర్శలు గుప్పించారు. తనను మాత్రమే ఈసీ అఫిడవిట్ సమర్పించాలని డిమాండ్ చేస్తోందని, బీజేపీ నేతలు కొద్దిరోజుల క్రితం ప్రెస్‌మీట్ పెట్టినప్పుడు వాళ్లను అఫిడవిట్ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.

చైతన్యరథం

# పుతిన్ డిమాండ్‌కు జెలెన్‌స్కీ నో!

- దొనెటస్క్‌ను పూర్తిగా వదిలేయమంటున్న రష్యా
- అందుకు సిద్ధంగా లేమంటున్న ఉక్రెయిన్
- శాంతి ఒప్పందమే ఉత్తమ మార్గమంటున్న ట్రంప్
- నేడు ట్రంప్‌తో జెలెన్‌స్కీ కీలక భేటీ
- త్రైపాక్షిక సమావేశం ఆగస్టు 22న?



రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని కొలిక్కి తెచ్చేందుకు అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. అక్కడ ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ.. యుద్ధం ముగించేందుకు పుతిన్ కీలక డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. ఈమేరకు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. యుద్ధం ముగించాలంటే తూర్పున ఉన్న దొనెటస్క్ ప్రాంతంనుంచి ఉక్రెయిన్ పూర్తిగా వైదొలగాలని పుతిన్ డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. అలాస్కా భేటీ అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో పాటు యూరోపియన్ నేతలతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. ఈక్రమంలో పుతిన్ చేసిన ప్రతిపాదనను అగ్రరాజ్యాధిపతి వారికి వివరించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. అయితే, ఈ డిమాండ్‌ను జెలెన్‌స్కీ తిరస్కరించినట్టు వెల్లడించాయి.

### రష్యా ఆధీనంలోనే ఎక్కువ భాగం..

రష్యా సరిహద్దుల వెంబడి తూర్పు ఉక్రెయిన్‌లో డాబ్బాస్ ప్రాంతం ఉంది. అందులో దొనెట్, లుహాన్స్క్ అంతర్భాగాలు. పారిశ్రామిక హబ్ ఉన్న ఈ ప్రాంతంలో మైనింగ్ కూడా ఎక్కువగానే జరుగుతుంది. బొగ్గు నిల్వలు, ఉక్కు ఉత్పత్తులకు ఈ ప్రాంతం ప్రధాన కేంద్రంగా ఉంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎక్కువ భాగం రష్యా ఆధీనంలోనే ఉంది. 2022లోనే ఈ ప్రాంతంలోని అధిక భాగాన్ని మాస్కో తన సొంతం చేసుకుంది. ఇటీవల మాస్కో బలగాలు ఈ ప్రాంతంలోకి మరింతగా చొచ్చుకువచ్చాయి. కేవలం 30 శాతం దొనెటస్క్ ప్రాంతం మాత్రమే ఉక్రెయిన్ ఆధీనంలో ఉంది. ఇప్పుడు మిగిలిన ఆ ప్రాంతాన్నీ తనవశం చేసుకోవాలని మాస్కో భావిస్తోంది. సుదీర్ఘంగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలని ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా అలాస్కాలో పుతిన్‌తో భేటీ అయ్యి చర్చలు జరిపారు. వారి మధ్య ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ.. చర్చలు సానుకూలంగా జరిగాయని పేర్కొన్నారు. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే ఆ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయపడుతున్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చినా అది నిలబడే అవకాశాలు తక్కువేనన్నది ట్రంప్ అంచనా. ఈక్రమంలో ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే ఆ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గమని ట్రంప్ అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం జెలెన్‌స్కీతో ఆయన సమావేశమవు తున్నారు. సమావేశానికి యూరోపియన్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మాట్లాడుతూ.. సోమవారం ట్రంప్, జెలెన్ స్కీల మధ్య సమావేశం జరిగిన అనంతరం ముగ్గురు నేతల మధ్య త్రైపాక్షిక మీటింగ్ జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. దానిలో ఏదైనా ముందడుగు పడుతుందా అనేది తేలాల్సి ఉంది. యుద్ధం ముగింపుపై సోమవారం కీలక ప్రకటన వెలువడుతుందనీ భావిస్తున్నారు. "శాంతి ఒప్పందం చేసుకోవాలని జెలెన్‌స్కీకి సూచిస్తా. దానికి ఆయన నిరాకరించే అవకాశం ఉంది. రష్యా చాలా శక్తిమంతమైనది. పుతిన్– జెలెన్‌స్కీల సమావేశం సాధ్యమవుతుందని ఆశిస్తున్నా. అందులో నేను కూడా చేరే అవకాశం ఉంది" అని ట్రంప్ అలస్కా భేటీ అనంతరం పేర్కొనడం తెలిసిందే!

### జెలెన్‌స్కీకి మద్దతుగా యూరప్ నేతలు..

సోమవారం వాషింగ్టన్ డీసీలో ట్రంప్, జెలెన్‌స్కీ భేటీకానున్న నేపథ్యంలో ఐరోపా నేతలు అప్రమత్తమయ్యారు. గతంలో అమెరికా అధ్యక్షుడితో సమావేశమైన జెలెన్‌స్కీకి చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. ఈ ఘటన పునరావృతం కాకుండా ఉండేందుకు ట్రంప్‌తో స్నేహపూర్వకంగా మెలిగే ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్, ఇతరులను ఉక్రెయిన్ అధ్యక్షుడికి సాయంగా వాషింగ్టన్‌కు పంపనున్నట్టు యూరప్ దౌత్యవేత్తలు తెలిపారు. ఇరువురి మధ్య ఘర్షణ పునరావృతం కాకుండా, చర్చలు సజావుగా జరిగేలా వీరు చూసుకోనున్నట్టు సమాచారం. నాటో సెక్రెటరీ జనరల్ కూడా సమావేశంలో పాల్గొనే అవకాశం ఉందని పొలిటికో పత్రిక కథనం వెలువరించింది.

### త్రైపాక్షిక సమావేశం ఆగస్టు 22న

ఉక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపు పలకడంపై జరపాల్సిన త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం గురించి ట్రంప్ జెలెన్‌స్కీ ఫోన్లో మాట్లాడుకొన్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశం ఆగస్టు 22న ఏర్పాటు చేయాలని అమెరికా అధ్యక్షుడు యోచిస్తున్నట్టు ఆదేశ మీడియాసంస్థలు పేర్కొన్నాయి. పుతిన్‌తో సమావేశం అనంతరం ఈవిషయాన్ని ట్రంప్ యూరోపియన్ నాయకులతో చెప్పినట్టు సమాచారం.

## ఏం సెప్తిరి! ఏం సెప్తిరి!!

- పాక్ ఆర్మీ చీఫ్‌కు పదవీకాంక్ష లేదట
- తన జన్మ దేశ రక్షణ కోసమేనట..

పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ తనను తాను రక్షకుడిగా చెప్పుకునేందుకు తాపత్రాయ పడుతున్నారు. రాజకీయాలు, అత్యున్నత స్థానాలపై పదవీకాంక్ష లేదని ప్రకటించడం గమనార్హం. దేశసేవ కోసమే భగవంతుడు తనను పుట్టించాడని.. ప్రజలను కాపాడటం తప్ప తనకు మరో ఆలోచన ఉండదన్నారు. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని బలవంతంగా గద్దెదించి దేశ సైనిక దళాల ప్రధానాధికారి అసిం మునీర్ ఆ స్థానాన్ని ఆక్రమించనున్నారంటూ గతకొద్ది రోజులుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజకీయంగా ఉద్రిక్తతలను సృష్టించడానికి కొందరు ఇటువంటి వార్తలను ప్రచారం చేస్తున్నారన్నారు. ఒక స్నేహితుడి కోసం మరో స్నేహితుడిని వదులుకోమని అసీం మునీర్ వ్యాఖ్యానించారు. మిత్ర దేశాలైన అమెరికా, చైనాల మధ్య సమతుల్యతను కాపాడడానికి తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. ఆయన వ్యాఖ్యలపై ఆ దేశ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనరాలేదు. అయితే గతంలో ఈ విషయంపై పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. "ఫీల్డ్ మార్షల్ అసిం మునీర్ దేశాధ్యక్షుడు కావాలన్న ఆకాంక్షను ఏనాడూ వ్యక్తం చేయలేదు. ఆయనను అలా చేయాలన్న ఆలోచనా లేదు" అని తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం మునీర్‌కు పాకిస్థాన్ ప్రభుత్వం ఫీల్డ్ మార్షల్ హోదాను కట్టబెట్టింది. అదే సమయంలో దేశాధ్యక్షుడిని మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఊహాగానాలు వినిపించాయి. మునీర్ తరచుగా అమెరికా పర్యటనలకు వెళుతుండడంతో వీటికి మరింత బలం చేకూరుస్తోంది.

## గాజాపై కొత్త పిడుగు

### వీసాలు నిలిపివేస్తున్నట్టు ప్రకటించిన అమెరికా



ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గాజా ప్రజలపై మరో పిడుగు పడింది. ఇకపై గాజా ప్రజలకు వీసాలు నిలిపివేస్తున్నట్టు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడుల్లో గాయపడిన అనేకమంది ప్రజలు చికిత్స కోసం యూఎస్‌కు వస్తున్నారని ట్రంప్ యంత్రాంగానికి ఫిర్యాదు అందడంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. తాత్కాలిక వైద్య–మానవతా వీసాలను జారీ చేయడానికి ఉపయోగించే ప్రక్రియపై సమీక్ష నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా గాజా ప్రజలకు అన్నిరకాల వీసాలు నిలిపివేస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది. "గాజానుంచి అమెరికాకు వచ్చే పాలస్తీనియన్లు హమాస్‌కు అనుకూలంగా ఉన్నారని.. హమాస్‌కు నిధులు సేకరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదు అందడంతో ఈ చర్యలు తీసుకున్నాం" అని విదేశాంగ శాఖ తెలిపింది. గతవారం తీవ్రంగా గాయపడిన 11మంది పాలస్తీనియన్ చిన్నారులకు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ 'హీల్ పాలస్తీనా' వైద్య చికిత్స కోసం యూఎస్‌కు చేరుకోవడానికి సహకరించిందని పేర్కొంది. ఈ విధంగా పెద్దమొత్తంలో ప్రజలను తరలించడం సరైనచర్య కాదని పేర్కొంది.

ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై పలు స్వచ్ఛంద సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. యూఎస్–ఆధారిత స్వచ్ఛంద సంస్థ 'పాలస్తీనా చిల్డ్రన్స్ రిలీఫ్ ఫండ్' ఈ విషయంపై స్పందిస్తూ.. అమెరికా తీసుకున్న ప్రమాదకరమైన.. అమానవీయ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. గత 30 ఏళ్లుగా తాము వేలాదిమంది పాలస్తీనా చిన్నారులను వైద్యం కోసం అమెరికాకు తరలించినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ దాడులు, ఆహార కొరతవల్ల వేలాదిమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతుంటే ఇలాంటి ఆంక్షలు ఎలా విధిస్తారని ప్రశ్నించింది.



## పర్ఫెక్ట్ స్నైపర్ షూటర్!

### ప్రపంచ రికార్డు బద్దలుకొట్టిన ఉక్రెయిన్ సైనికుడు

ఉక్రెయిన్ స్నైపర్ యూనిట్ సైనికుడు ఒకరు ప్రపంచ రికార్డు బద్దలు కొట్టినట్టు కీవోపోస్ట్ పత్రిక ప్రకటించింది. 13,000 అడుగులకంటే ఎక్కువ దూరంలోవున్న రష్యా సైనికులను కాల్చి చంపినట్టు పేర్కొంది. ఇంతదూరం నుంచి గురితప్పకుండా కాల్చడం ఓ ప్రపంచ రికార్డు. స్థానికంగా తయారు చేసిన ఎలిగేటర్ 14.5 ఎంఎం రైఫిల్ను వాడి పోక్రొవ్స్క్ ప్రాంతంలో ఇద్దరు రష్యన్ సైనికులను నేల కూల్చినట్టు మీడియా పేర్కొంది. ఇందుకు కృత్రిమమేథ, డ్రోన్ సాయం తీసుకొన్నాడు. ఆగస్టు 14న ఈ ఘనత సాధించాడని మిలిటరీ జర్నలిస్టు యూరి బుట్సోవ్ వెల్లడించారు. పుతిన్– ట్రంప్ అలాస్కాలో భేటీ కావడానికి ఒక్కరోజు ముందు ఈ రికార్డు నెలకొల్పడం గమనార్హం. ఇటీవల కాలంలో పొక్రొవ్స్క్ ప్రాంతంపై రష్యా దాడులు గణనీయంగా పెరిగాయి. ఈ పట్టణంలో దాదాపు 60,000 మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. గతంలో అత్యధిక దూరంలో లక్ష్యాన్ని ఛేదించిన రికార్డు కూడా 58 ఏళ్ల ఉక్రెయిన్ స్నైపర్ పేరిటే ఉంది. అతడు నాడు 12,400 అడుగుల దూరంలోని రష్యా సైనికుడిని హతమార్చాడు.

# ఆసియా కప్‌కు అందుబాటులో బుమ్రా



యూఏఈ వేదికగా వచ్చే నెల 9న ప్రారంభమయ్యే ఆసియా కప్‌లో భారత అగ్రశ్రేణి పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడే అవకాశముంది. తాను ఈ టోర్నీకి అందుబాటులో ఉంటానని సెలక్టర్లకు బుమ్రా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. పూర్తి ఫిట్‌నెస్ లేకపోవడం వల్ల ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో బుమ్రా మూడు మ్యాచ్‌ల్లోనే ఆడాడు. నిరుడు టీ20 ప్రపంచకప్ తర్వాత బుమ్రా అంతర్జాతీయ టీ20లే ఆడలేదు. దీంతో ఈ ఫార్మాట్‌లో మళ్లీ బరిలోకి దిగుతాడా లేదా అన్న సందేహాలు కలిగాయి. కానీ ఆసియా కప్‌లో ఆడేందుకు అతను సిద్ధమయ్యాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ వరకు టీ 20 ఫార్మాట్‌లో కొనసాగే ఆలోచనతో బుమ్రా ఉన్నట్లు తెలుస్తోంది.

### ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గిన సూర్య

భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్ నెస్ పరీక్షలో గట్టెక్కాడు. ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్ వచ్చే నెల 9న ఆరంభం కాబోతుండగా.. మూడు వారాల ముందే సూర్య ఫిట్‌నెస్ పరీక్షలో పాసయ్యాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)లో అతడికి పరీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఐపీఎల్ అనంతరం సూర్య జర్మనీలోని మ్యూనిక్‌లో హెర్నియా శస్త్రచికిత్స చేయించుకున్నాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఓ క్రికెటర్ శస్త్రచికిత్స చేయించుకుంటే. తిరిగి జట్టులోకి రావడానికి సీఓఈలో ఫిట్‌నెస్ పరీక్ష పాసవడం తప్పనిసరి. ఆసియా కప్ కోసం జట్టును ఎంపిక చేసేందుకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ మంగళవారం సమావేశం కానున్న నేపథ్యంలో సూర్య.. సీఓఈకి వెళ్లి ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. సెలక్షన్ కమిటీ సమావేశంలో సూర్య కూడా పాల్గొంటాడు. యూఏఈ వేదికగా సెప్టెంబరు 9-28 తేదీల మధ్య ఆసియా కప్ జరుగుతుంది. 10న యూఏఈ మ్యాచ్‌తో భారత్ ఈ టోర్నీని ఆరంభిస్తుంది. 14న దుబాయ్‌లో భారత్, పాకిస్థాన్ తలపడతాయి. ఈ రెండు జట్లు లీగ్ దశ దాటితే 21న సూపర్-4 మ్యాచ్‌లో మరోసారి ఢీకొనే అవకాశముంది.

## నిబంధనల మేరకే బ్రెవిస్ కొనుగోలు: సీఎస్‌కే



గత ఐపీఎల్ సీజన్‌లో దక్షిణాఫ్రికా ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్‌ను కొనుగోలు చేయటంలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘనా జరగలేదని చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) స్పష్టం చేసింది. బ్రెవిస్‌ను అధిక మొత్తం వెచ్చించి తీసుకుందని ఇటీవల రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు వైరల్గా మారాయి. అందుకోసం ప్లేయర్ కు చెందిన ఏజెన్సీలతో పెద్దఎత్తున సంప్రదింపులు జరిపినట్లు యూట్యూబ్ చానల్‌లో అశ్విన్ వ్యాఖ్యానించాడు. దానిపై స్పష్టత ఇస్తూ సీఎస్కే ఒక ప్రకటన జారీ చేసింది. తన యూట్యూబ్ ఛానల్లో చాలా విషయాలపై అశ్విన్ డిబేట్లు పెడుతుంటాడు. ఇలాగే సీఎస్‌కే గత ఐపీఎల్ సమయంలో తీసుకున్న ఓ నిర్ణయంపైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సౌతాఫ్రికా ఆటగాడు బ్రెవిస్ బేస్ ప్రైస్ రూ.75 లక్షలు. కానీ, అతడిని రిప్లేస్మెంట్‌లో భాగంగా రూ.2.2 కోట్లు చెల్లించి చెన్నై తీసుకుంది. సీఎస్కే ఆటగాడు గుర్జప్‌నీత్ సింగ్ గాయం కారణంగా 2025 ఐపీఎల్ సీజన్‌కు దూరమైన సంగతి తెలిసిందే.. అతడి స్థానంలోనే బ్రెవిస్‌కు అవకాశం లభించింది. ఇతర జట్లు కూడా పోటీ పడినా.. అతడి ధర చూసి వెనక్కి తగ్గాయని, సీఎస్ కే మాత్రం పట్టుబట్టి తీసుకుందని అశ్విన్ వ్యాఖ్యానించాడు. అతడు చేసిన వ్యాఖ్యల్లో బ్రెవిస్‌ను సీఎస్కే అక్రమంగా తీసుకుందనే ఆరోపణలు ధ్వనించినట్లు క్రికెట్ వర్గాలు భావించాయి. ఇందుకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నుంచి అప్రూవల్ రాలేదనే విమర్శలూ వస్తున్నాయి. సోషల్ మీడియాలో చర్చకు దారితీసిన ఈ విషయంపై సీఎస్కే మేనేజ్మెంట్ స్పందించింది.

### నిబంధనల ప్రకారమే..

గుర్జప్‌నీత్ సింగ్ గాయపడటంతో నిబంధనల ప్రకారమే బ్రెవిస్‌తో ఒప్పందం చేసుకున్నామని సీఎస్‌కే తెలిపింది. రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా అతడిని తీసుకున్నాం. ఈప్రక్రియలో ఫ్రాంచైజీ తీసుకున్న అన్ని చర్యలు ఐపీఎల్ నియమ, నిబంధనలకు లోబడే జరిగాయి. ఇందులో ఎలాంటి అక్రమాలకు చోటులేదు. గాయపడిన ప్లేయర్ ఫీజు కంటే అతడి స్థానంలో వచ్చే క్రికెటర్‌కు ఎక్కువ చెల్లించకూడదనే నిబంధనను పాటించాం. గుర్జప్‌నీత్ సింగ్ ఎంత ఇచ్చామో అంతే మొత్తం బ్రెవిస్ కోసం వెచ్చించామని సీఎస్కే మేనేజ్మెంట్ స్పష్టత ఇచ్చింది. గుర్జప్‌నీత్ సింగ్‌ను మెగా వేలంలో సీఎస్కే రూ.2.2 కోట్లకే దక్కించుకుంది.

చెన్నై సూపర్ కింగ్స్ వివరణ ఇవ్వడంతో మరోసారి అశ్విన్ స్పందించాడు. ప్రజల్లో ఉన్న అనుమానాల ను మాత్రమే తానుప్రస్తావించానని..ఇప్పుడు స్పష్టత వచ్చిందని వ్యాఖ్యానించాడు.

# ఆసియా కప్‌కు పాక్ జట్టు ప్రకటన

### బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్‌కు మొండిచేయి



ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన పాకిస్థాన్ జట్టులో సీనియర్ క్రికెటర్లు బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు షాకిచ్చింది. మరికొద్ది రోజుల్లో మొదలు కానున్న ఆసియా కప్ 2025 టోర్నీ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు 17 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించగా, ఇందులో మహ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్‌కు చోటు దక్కలేదు. ఆసియా కప్‌తోపాటు యూఏఈ వేదికగా జరగనున్న ట్రై సిరీస్‌కూ వారిని ఎంపిక చేయలేదు. మహ్మద్ రిజ్వాన్ ప్రస్తుతం పాకిస్థాన్ వన్డే జట్టు సారథిగా ఉన్న సంగతి తెలిసిందే. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ20 ఫార్మాట్‌లో ఆసియా కప్ టోర్నీ జరగనుంది. పాక్ తన తొలి మ్యాచ్‌లో ఒమన్‌తో తలపడాల్సి ఉంది. భారత్ పాక్ ఒకే గ్రూప్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీకి ముందు యూఏఈ, అఫ్గానిస్థాన్‌తో ముక్కోణపు టీ20 సిరీస్‌లోనూ పాక్ బరిలోకి దిగనుంది. ఆగస్ట్ 29 నుంచి ఇది మొదలు కానుంది.

పాక్ జట్టు: సల్మాన్ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫకర్ జమాన్, హరీస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుషీల్ షా, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ వాసిమ్ జూనియర్, షహిబ్ జాద ఫర్హాన్, సయామ్ ఆయుబ్, సల్మాన్ మిర్జా, షహీన్ షా అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్

గతేడాది జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. నాడు బాబర్ అజామ్, రిజ్వాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. అప్పట్నుంచి వీరిద్దరిని పీసీబీ పొట్టి ఫార్మాట్ నుంచి దూరంగా పెట్టింది. ఇటీవల విండీస్‌తో జరిగిన టీ20 సిరీస్‌కూ వీరిని ఎంపిక చేయలేదు. దీంతో వీరు ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని నాడు వార్తలు వచ్చాయి. అందుకు తగినట్లుగానే ఇప్పుడు పాక్ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది.

### దాయాదుల పోరు..
## ప్రకటనలకు భారీ ధర

ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఉద్రిక్తంగా జరిగే పోటీల్లో భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌లు అగ్రస్థానంలో నిలుస్తాయి. దాయాదుల పోరును వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటున్నారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న రాజకీయాల ఉద్రిక్తల కారణంగా ద్వైపాక్షిక సిరీస్‌లు జరగటం లేదు. రెండు జట్లు కేవలం ఐసీసీ, ఏసీసీ టోర్నీల్లో మాత్రమే తలపడతున్నాయి. దీంతో ఈ చిరకాల ప్రత్యర్థుల పోరు రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇరు దేశాల అభిమానులందరూ టీవీలకు అతుక్కుపోతారు. ఈ క్రమంలో వచ్చేనెల 9 నుంచి యూఏఈ వేదికగా ప్రారంభమయ్యే ఆసియా కప్ టోర్నీలో ఈ రెండు జట్లు తలపడుతున్నాయి. దుబాయ్ వేదికగా సెప్టెంబర్ 14న పాక్, భారత్ మ్యాచ్ జరగనుంది. అయితే భారత-పాక్ మ్యాచుకు ఉన్న క్రేజును సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా (ఎస్‌పీఎన్ఐ) భారీగా సొమ్ము చేసుకుంటోంది. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ఆసియాకప్‌లో భారత్-పాక్ మ్యాచ్ సమయంలో పది సెకన్ల ప్రకటనకు రూ. 14 నుంచి 16 లక్షల ధరగా సోనీ నెట్వర్క్స్ నిర్ణయించినట్లు సమాచారం.

## కూతురి చదువుని పట్టించుకోడు..

### - షమీపై మాజీ భార్య ఆరోపణలు

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జాహన్ మరోసారి సంచలన ఆరోపణలుచేశారు. షమీని స్త్రీలోలుడిగా అభివర్ణించారు. ప్రియురాళ్ల పిల్లలను మంచిస్కూళ్లలో చదివిస్తూ, కన్నకూతురి చదువును మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. షమీకి, హసీన్ జాహన్‌కు ఐరా అనే కుమార్తె ఉన్న సంగతి తెలిసిందే. ఐరాకు ఓ ఇంటర్నేషన్ స్కూల్‌లో సీటు వచ్చిందని చెబుతూనే, షమీపై జాహన్ తీవ్ర ఆరోపణలుచేశారు.ఐరా తండ్రి ఓ బిలియనీర్. అయినా కూతురి స్కూల్ ఫీజుకు మాత్రం డబ్బులు ఇవ్వడు. ప్రియురాళ్ల పిల్లలను మంచి స్కూళ్లలో చదివిస్తున్నాడు. కూతురి చదువుకు మాత్రం డబ్బులు లేవని చెబుతున్నాడు. తన గర్ల్‌ఫ్రెండ్స్‌ను విమానాల్లో బిజినెస్ క్లాస్‌ల్లో తీసుకెళ్లడానికి లక్షలు ఖర్చుచేస్తాడు. కూతురుని మాత్రం పట్టించుకోడు. అతడు ఒక స్త్రీలోలుడు అని హసీన్‌జాహన్ విమర్శించారు.

మాజీ మోడల్ అయిన జాహన్ 2014 లో మహ్మద్ షమీని వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు 2015లో ఒక కూతురు పుట్టింది. మహ్మద్ షమీపై గృహ హింస ఆరోపణలు చేస్తూ హసీన్ జాహన్ 2018 నుంచి షమీకి దూరంగా ఉంటున్నారు. కాగా, షమీ నెలకు రూ.4 లక్షల భరణం చెల్లించాలని కలకత్తా హైకోర్టు ఇటీవల ఆదేశించింది. జాహన్ కోసం నెలకు రూ.1.50 లక్షలు, కుమార్తె కోసం నెలకు రూ.2.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.


# రోహిత్ ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి

రోహిత్‌శర్మ ఫిట్‌నెస్‌పై దృష్టి పెడితే మరో మూడు, నాలుగేళ్లు క్రికెట్ ఆడే సత్తా అతడిలో ఉందని మాజీ క్రికెటర్ యోగ్‌రాజ్ సింగ్ అన్నాడు. టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ కేవలం వన్డేలకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 2027లో జరిగే వన్డే ప్రపంచ కప్ వరకూ కొనసాగాలనేదే అతడి ఆకాంక్ష. కానీ ఇందుకు రోహిత్ ఫిట్‌నెస్ కీలకం కానుంది. ప్రస్తుతం అతడి వయసు 37 సంవత్సరాలు. ఇంకా రెండేళ్ల సమయం ఉన్న నేపథ్యంలో అప్పటి వరకూ ఫామ్ కోల్పోకుండా ఉండటంతో పాటు, ఫిట్ నెస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో రోహిత్ శర్మకు యోగ్‌రాజ్ సింగ్ కీలక సూచనలు చేశాడు. కెరీర్‌ను కొనసాగించేందుకు చాలా అవకాశం ఉందంటూ రోహిత్‌కు మద్దతుగా నిలిచాడు. రోహిత్ శర్మ సత్తాపై ఎప్పుడూ అనుమానం అక్కర్లేదు.



అతడి గురించి బయట మాట్లాడుకొనే మాటలన్నీ చెత్తే. అప్పుడైనా ఎప్పుడైనా సరే రోహిత్ నేను అభిమానించే మనిషి, అతడి బ్యాటింగ్ ఒకవైపు.. మిగతా జట్టు ఆటగాళ్ల బ్యాటింగ్ అంతా మరోవైపు. అతడి బ్యాటింగ్ చాలా క్లాస్. రోహిత్‌ను ఉదయాన్నే 10 కి.మీలు పరిగెత్తమనండి. ఇలా చేస్తే మరికొన్నేళ్లు క్రికెట్ ఆడేందుకు వీలవుతుంది" అని యోగ్ రాజ్ వ్యాఖ్యానించాడు. ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఎవరు.. రోహిత్ కాదా.. అతడి ఫిట్‌నెస్, ఆటపై వస్తున్న విమర్శలకు అర్థం లేదని యోగ్‌రాజ్ సింగ్ వ్యాఖ్యానించాడు. మాజీ స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రిగా యోగ్‌రాజ్ అందరికీ సుపరిచితుడే.

# సూర్య ప్రాజెక్టులో అనిల్ కపూర్




హీరో సూర్య, వెంకీ అట్లూరి కాంబోలో సినిమా రాబోతుంది. ఇప్పటికే చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించింది చిత్ర యూనిట్. తాజాగా సినిమాలో అనిల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నట్టు తెలుస్తోంది. ఫ్లాష్‌బ్యాక్‌లో అనిల్ కపూర్ కనిపిస్తాడట. మొత్తానికి ఇప్పటివరకూ వెంకీ అట్లూరి రాసిన స్క్రిప్టులు అన్నింటికంటే ఈ సినిమా స్క్రిప్ట్ బాగా వచ్చిందట. మరోవైపు సూర్య ఫ్లాప్‌లో ఉండటంతో, సినిమాపై సూర్య ఫ్యాన్స్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. ఈ సినిమాకు 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే ఆసక్తికర టైటిల్‌ను ఫిక్స్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. సినిమాలో అందాల భామ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తుండగా.. చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ నిర్మిస్తోంది. ఇక సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఇంతకీ సినిమా ఏ రేంజ్‌లో విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



# బెగ్గర్ కోసం భారీ సెట్

లైగర్, డబుల్ ఇస్మార్ట్‌వంటి డిజాస్టర్ల తర్వాత డైరెక్టర్ పూరి కొత్త సినిమా బెగ్గర్‌ని విజయ్ సేతుపతి హీరోగా ప్రకటించాడు. అయితే, సెప్టెంబర్ మొదటివారం నుంచి లాంగ్ షెడ్యూల్ కోసం ఓ భారీ సెట్ వేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సెట్‌లో క్లైమాక్స్‌తో పాటు విజయ్ సేతుపతిపై ఓ సోలో సాంగ్‌నూ షూట్ చేస్తారట. విజయ్ సేతుపతి పాత్రలో మూడు కోణాలుంటాయని, పైగా విజయ్ సేతుపతి నెగిటివ్ షేడ్స్‌లో కనిపిస్తాడని తెలుస్తోంది. మొత్తానికి పూరి ఈసారి కొత్తగా ట్రై చేస్తున్నాడు. అయితే, పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వచ్చిన "డబుల్ ఇస్మార్ట్" ఆశించిన స్థాయిలో పాజిటివ్ టాక్‌ను తెచ్చుకోలేక పోయింది. ముఖ్యంగా పూరి గత సినిమాలతో పోల్చుకుంటే.. ఈ సినిమాలో బలమైన కంటెంట్ మిస్ అయ్యింది అంటూ కామెంట్స్ వినిపించాయి. ఈ నేపథ్యంలో పూరి, విజయ్ సేతుపతి కోసం ఎలాంటి కథను రాశాడో చూడాలి.



# పెళ్లి వార్తలన్నీ పుకార్లే


బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ 'కంగనా రనౌత్' త్వరలో పెళ్లి చేసుకోబోతుందంటూ ప్రచారం జరిగింది. నిజానికి గత కొంతకాలంగా కంగనా పెళ్లిపై పుకార్లు షికార్లు చేస్తూనే ఉన్నాయి. మొత్తానికి కంగనా తన పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది. 'నా పెళ్లిపై ఇప్పటికే ఎన్నో వార్తలు రాశారు. వాటిల్లో ఒక్కటీ నిజం లేదు' అంటూ కంగనా తెలిపింది. కంగనా ఇంకా మాట్లాడుతూ.. 'నిజానికి నాకు పెళ్లి మీద పెద్దగా నమ్మకం లేదు. అందుకే, దానికి దూరంగా ఉంటున్నా. నాకు పెళ్లి కావట్లేదనే బాధ అస్సలు లేదు. ప్రస్తుతం నేను సినిమాలు, పాలిటిక్స్ మీదనే దృష్టి పెడుతున్నాను. పెళ్లిగురించి ఎక్కువ ఆలోచించలేదు. బహుశా పెళ్లి, పిల్లలు అనేవి నాకు సూట్ కావు' అంటూ కంగనా రనౌత్ క్రేజీ కామెంట్స్ చేసింది. ప్రస్తుతం కంగనా సినిమాలతోపాటు అటు రాజకీయాల్లోనూ బిజీగా ఉంది.

# లెనిన్‌కు స్టార్ హీరోయిన్‌తో ఐటెమ్



అక్కినేని అఖిల్ తన లెనిన్ చిత్రాన్ని దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) డైరెక్షన్‌లో చేస్తున్నాడు. అయితే సినిమాపై రోజుకొక టాక్ వినిపిస్తోంది. ఈ ప్రాజెక్టులో ఓ ఐటమ్ సాంగ్‌ను మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. వచ్చే షెడ్యూల్‌లో సాంగ్‌ను షూట్ చెయ్యాలని, సాంగ్ కోసం స్టార్ హీరోయిన్ని తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అన్నట్టు పాటను సింగర్ మంగ్లీ చేత పాడించనున్నారని టాక్. కాగా ఈ సినిమా.. రాయలసీమ బ్యాక్ డ్రాప్‌తో చిత్తూరు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కుతుంది. అఖిల్ మాడ్యులేషన్ కూడా పూర్తిగా చిత్తూరు యాసలోనే ఉండనుంది. ఇక సినిమాలో అందాల భామ శ్రీలీల హీరోయిన్. నవంబర్ 14న సినిమా రిలీజ్ చేయాలన్నది యూనిట్ ప్లాన్. ఇక సినిమాపై భారీ అంచనాలున్నాయి. ముఖ్యంగా అఖిల్ -శ్రీలీల కాంబోలో లవ్ సీన్స్ చాలా బాగుంటాయట. ఈ సినిమాపై అఖిల్ చాలా హోప్స్ పెట్టుకున్నాడు.

# ఒకట్రెండ్ ఫెయిల్యూర్స్ ప్రభావం చూపలేవు



'గజిని', 'తుపాకి' తదితర చిత్రాలతో కోలీవుడ్‌తోపాటు టాలీవుడ్‌లోనూ సత్తా చాటారు దర్శకుడు ఏఆర్ మురుగదాస్. శివ కార్తికేయన్ హీరోగా ఆయన తెరకెక్కించిన 'మదరాసి' సెప్టెంబరు 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తమిళ అగ్ర దర్శకుల కొత్త సినిమాల పరాజయంపై ప్రశ్నించగా మురుగదాస్ స్పందించారు. శంకర్ తెరకెక్కించిన భారతీయుడు 2', 'గేమ్ ఛేంజర్, మణిరత్నం రూపొందించిన 'థగ్‌లైఫ్' చిత్రాల ప్రస్తావన రాగా.. ఒకట్రెండు సినిమాలు ఫెయిలైనంత మాత్రాన లెజెండ్స్‌పై ప్రభావం పడదన్నారు. రూ.100 కోట్ల (సినిమా కలెక్షన్స్) దర్శకులు ప్రేక్షకులకు వినోదం మాత్రమే పంచుతారని, తమిళ డైరెక్టర్లు ఎడ్యుకేట్ చేస్తారని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు..

సల్మాన్‌ఖాన్ హీరోగా తాను తెరకెక్కించిన 'సికందర్' ఫెయిల్యూర్‌పై మురుగదాస్ మరోసారి మాట్లాడారు. హృదయానికి దగ్గరైన కథను అనుకున్న విధంగా తెరకెక్కించలేకపోయానన్నారు. నిర్మాణ దశలో కథ మారిందని, ఆ మూవీ పరాజయానికి బాధ్యుడిని కాదని పేర్కొన్నారు. 'తుపాకి' సినిమాకి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నట్టు మురుగదాస్ తెలిపారు.



# పోస్టు ప్రొడక్షన్స్‌లో అఖండ-2

బాలయ్య -బోయపాటి కాంబినేషన్లో రానున్న 'అఖండ 2 -తాండవం'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో సంయుక్త కథానాయిక. ప్రస్తుతం సినిమా 'సీజీ, వీఎఫ్ఎక్స్' వర్క్ జరుగుతోందట. సినిమాలో ఇంటర్వెల్ సీక్వెన్స్‌లో విజువల్స్ అద్భుతంగా ఉంటాయని తెలుస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతోంది. తమన్ స్వరాలు అందిస్తోన్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నట్టు చిత్రబృందం స్పష్టం చేసింది. అన్నట్టు ఇప్పటికే, విడుదలైన సినిమా టీజర్ ట్రెండ్ సృష్టించిన విషయం తెలిసిందే. 'అఖండ 2 -తాండవం'పై రెట్టింపు అంచనాలున్నాయి. కాగా సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు.



# వేతన సమస్యకు త్వరలోనే ఫుల్‌స్టాప్

తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రముఖ నటుడు చిరంజీవితో నిర్మాత సి కల్యాణ్ సమావేశమయ్యారు. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడారు."నేనెప్పుడూ ఫిల్మ్ ఛాంబర్,ఫెడరేషన్, నిర్మాతలు బాగుండాలని కోరుకుంటా. సినిమాకి సంబంధించి నిర్మాతే కీలకం.నావంతుగా కార్మికులతోనూ మాట్లాడతా" అని చిరంజీవి అన్నారని కల్యాణ్ తెలిపారు. ఇరు వర్గాలకు న్యాయం జరగాలని ఆయన కోరకుంటున్నట్టు చెప్పారు. ఆదివారం సాయంత్రం లేదా సోమవారంలోగా సమస్యకు పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. "లేబర్ కమిషన్ రూల్స్ ప్రకారం సినిమాలకు పని చేయలేం. ఓ కుటుంబంలా పని చేయడం చిత్ర పరిశ్రమలో అలవాటైంది. కార్మికశాఖ పేర్కొన్న వేతనాల కన్నా ఎక్కువగా ఇస్తున్నాం. ఆశాఖ నిబంధనల ప్రకారం భోజనం పెట్టాల్సిన అవసరం లేదు. కానీ, ఖర్చులు భరిస్తూ కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నాం. చిన్న నిర్మాతలు, పెద్ద నిర్మాతల మధ్య ఎప్పుడూ ఐక్యత ఉండదు. ఏడాదిలో సుమారు 300 సినిమాలు రూపొందితే.. వాటిలో 60 చిత్రాలే పెద్దవి" అని పేర్కొన్నారు. కార్మికుల వేతనాల పెంపు డిమాండ్స్‌పై కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు నిర్మాతలతో మాట్లాడిన అనంతరం చిరంజీవితో సమావేశమైన కల్యాణ్.. తాజాగా ఆ అంశంపై మరోసారి చర్చించారు.